# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY NEWS PAPER

తెలంగాణ, సంపుటి : 3 సంచిక :351 శనివారం 12- 10-2024 పేజీలు : 12, వెల : 3 -

PUBLISHED FROM Hyderabad, Nalgonda, Karim Nagar, Warangal, Khammam,Vijayawada,Vishakhapatnam, Tirupathi


# ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర ధరలు

ప్రజాపంపిణీ ద్వారా 16 రకాల సరకులు అందించాలి

ప్రభుత్వానికి సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్



విజయవాడ, తెలంగాణ కెరటం

పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల భారాన్ని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టాలని, ప్రజాపంపిణీ ద్వారా 16 రకాల సరకులు అందించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని విడుదల చేసింది. సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం

మిగతా 2లో

## రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల పండగా

- ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు అట్టహాసంగా శంకుస్థాపన
- మారనున్న విద్యారంగ పరిస్థితులు
- పేదల విద్యకు కట్టుబడి ఉన్నామని మంత్రుల ప్రకటన

2లో



## నటుడు షియాజీ షిండే రాజకీయ రంగప్రవేశం

అజిత్ పవార్ వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



2లో

# కులమతాలకు అతీతంగా అందరికీ విద్య

మిగతా 2లో





- విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు
- ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దే లక్ష్యం
- లక్ష్మీపురంలో గురుకులానికి శంకుస్థాపనలో భట్టి

## నిరుద్యోగులకు ప్రభుత్వం దసరా కానుక

2లో







ఆరోగ్య శాఖలో మరో 371 పోస్టులకు నోటిఫికేషన్

## దసరా శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు



2లో

# పాఠశాలలను మూసేసిన ఘనుడు కెసిఆర్

5 వేల

తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్ప చేయడమే గాకుండా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. దాదాపు ఐదువేల పాఠశాలలను మూసేసిందని అన్నారు.

- లక్షల కోట్లు అప్పులు చేసినా..టీచర్ల నియామకం చేపట్టలే
- పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు విస్మరించారు
- అందరికీ సమాన విద్యా అందించాలన్నదే సర్కార్ లక్ష్యం
- కొందుర్గు గురుకుల స్కూల్ శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో





రంగారెడ్డి,తెలంగాణ కెరటం

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.150 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల కొలువుల గురించి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ

# 5వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు కెసిఆర్

(మొదటి పేజి (తరువాయి)



బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించిందని సీఎం వివరించారు. ఇదిలావుంటే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ ఎందుకు తప్పుపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో చేరగానే ఆర్ఎస్ ప్రవీణ్ ఆలోచన విధానం మారిందని రేవంత్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలని భావిస్తున్నారా అని సీఎం నిలదీశారు. పదేండ్లలో బర్రెలు, గొర్రెలు ఇచ్చాడే తప్ప మంచి చదువు ఇచ్చారా అని సీఎం ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మార్పులపై ఎంతో ఆలోచించామని, నిపుణులు, మేధావులతో ఎంతో చర్చించానని సీఎం చెప్పారు. మేధావులతో చర్చించాకే ఈ స్కూళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తామని, విద్యా ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 5 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసిందని, పేదలను విద్యకు దూరం చేయాలని బీఆర్ఎస్ కుట్ర పన్నిందని సీఎం ఆరోపించారు. ఎలాంటి వివాదం లేకుండా టీచర్ల బదిలీలు చేపట్టామని, అర్హులైన టీచర్లందరికీ ప్రమోషన్లు, బదిలీలు చేశామని డీఎస్సీ నియామకాలను గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. బుర్రా వెంకటేశం లాంటి వ్యక్తులు రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చదివారని గుర్తుచేశారు. రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ పాఠశాలలను బాగు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని, రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలనే కనీస ఆలోచన చేయలేదని కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ మండిపడ్డారు. రేవంత్ సర్కార్ 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే



తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

హైదరాబాద్,అక్టోబర్11 దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకే చోట చేరి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం.. పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం.. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని సీఎం గుర్తు చేశారు. తెలంగాణకు నిత్య విజయాలు కలిగాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని సీఎం దుర్గామాతను ప్రార్థించారు. అలాగే రాష్ట్ర ప్రజలకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర ధరలు


రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన విజయవాడలో జరిగాయి. ఈ సమావేశానికి పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, ఎం.ఎ.బేబి, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరయ్యారు. అతివృష్టి, అనావృష్టి మరియు ప్రభుత్వం సకాలంలో సరైన చర్యలు చేపట్టకపోవటం వల్ల నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగి సామాన్య ప్రజల జీవన విధానంపై భారీ ప్రభావం పడింది. ఒకపక్క నిరుద్యోగ సమస్య, వ్యవసాయ సంక్షోభం, గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక ఉపాధి అవకాశాలు తగ్గడం వీటన్నిటి కారణంగా ప్రజల కొనుగోలు శక్తి భారీగా పడిపోయింది. ఈ నేపథ్యంలో ధరల ప్రభావం ప్రజలను కోలుకోలేని దెబ్బతీసింది. రాష్ట్రంలో ఆహార ధాన్యాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ బియ్యం,తదితర వస్తువుల ధరలు రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేనంతగా పెరిగాయి. పేద ప్రజల ఆదాయం మొత్తం ఆహార ధాన్యాలకే ఖర్చు చేయాల్సి వస్తుంది. వీటి పర్యవసానంగా భారం పేద ప్రజల విద్య, వైద్యంపై కూడా పడుతుంది. త ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం ధరలు అదుపు చేస్తామని, ఉచితంగా ఆహార ధాన్యాలు అందిస్తామని ఇచ్చిన హామికి విరుద్ధంగా గత బ్జడెట్‌లో ఆహార భద్రతకు భారీగా నిధులు తగ్గించింది. ఈ కారణంగా ఎఫ్‌సిఐ పాత్రను తగ్గించింది.

## నిరుద్యోగులకు ప్రభుత్వం దసరా కానుక

హైదరాబాద్,అక్టోబర్11: నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక ప్రకటించింది. ఆరోగ్య శాఖలో మరో 371 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 271 నర్సింగ్ ఆఫీసర్, 99 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీకి సంబంధించి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. రేవంత్ సర్కార్ ఇప్పటికే 7,300 పోస్టులను భర్తీ చేసింది. మరో 6,500 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా మరో 272 నర్సింగ్ ఆఫీసర్(స్టాఫ్ నర్స్), 99 ఫార్మసిస్ట్(గ్రేడ్ 2) పోస్టుల భర్తీ చేపట్టేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి శుక్రవారం నాడు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా ప్రకటనతో మొత్తం పోస్టుల సంఖ్య 732కు పెరిగింది. అక్టోబర్ 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు చేసేందుకు గడువు ఇచ్చింది. నవంబర్ 30వ తేదీన రాత పరీక్ష నిర్వహించ నున్నారు. గత నెలలో విడుదల చేసిన ఫార్మసిస్ట్, నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌కి అనుబంధంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు బోర్డు తెలిపింది. గత నెలలో 2,050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు ఇచ్చిన నోటిఫికేషన్‌కు ఇప్పుడు అదనంగా మరో 272 పోస్టులను జతచేసింది. దీనితో మొత్తం భర్తీ చేయనున్న నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు 2,322కి చేరాయి. ఈ నెల 14లోగా నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాని బోర్డు సూచించింది. నవంబర్ 17న కంప్యూటర్ విధానంలో పరీక్ష నిర్వహించ నున్నట్లు పేర్కొంది. అదేవిధంగా గతంలో ప్రకటించిన 633 ఫార్మసిస్ట్ పోస్టులకు అదనంగా మరో 99 పోస్టులను కలుపుతూ తాజాగా మరో నోటిఫికేషన్ జారీ చేసింది. ఫార్మసిస్ట్ పోస్టులకు సంబంధించి ఈ నెల 21 వరకు దరఖాస్తులు స్వీకరించి నవంబర్ 30న పరీక్ష నిర్వహిస్తామని బోర్డు ప్రకటించింది.

# కులమతాలకు అతీతంగా అందరికీ విద్య

ఖమ్మం,అక్టోబర్ 11 కుల, మతాలకు అతీతంగా అందరినీ సమన్వయపరుచుకుంటూ ముందుకెళు తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అన్ని వర్గాల వారి కోసం విద్యా బుద్ధులు నేర్పేందుకు నాంది పలికామన్నారు. చదువు, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని లక్ష్మీపురంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ ఏడాది సమీకృత గురుకులాలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిదేది లేదు. వచ్చే విద్యా సంవత్సరానికి గురుకుల భవనాలు పూర్తి కావాలి. వీటిలో సకల సౌక ర్యాలు పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ విద్యా విధా నం నిర్వీర్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. విద్యా సంస్థల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.




రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ ఒక్కటి చేయటమే ప్రభుత్వ లక్ష్యమని.. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో మత సామరస్యం పెరుగుతుందని అన్నారు. కొందరు ప్రభుత్వాన్ని అవమానించటమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో విద్యార్థులకు భోదన అందిస్తామని.. సకల సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం కోసం ఈ ఏడాదికి రూ.5వేల కోట్లు కేటాయించామని అన్నారు భట్టి విక్రమార్క. మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకి శంఖుస్థాపన చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం కులం ,మతం పేరు మీద గురుకులాలు ఏర్పాటు చేశారని.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా అందరూ కలిసి ఒక్క దగ్గర చదువుకుంటారని అన్నారు. రాష్ట్ర ,దేశ నిర్మాణానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఎంతగానో ఉపయోగపడు తాయని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 25 వేల పాఠశాలలో రూ. 1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని అన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల పండగా

హైదరాబాద్,అక్టోబర్ 11 తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సిద్ధం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల భవనాలకు శంకుస్థాపనలు జరిగాయి. రాష్ట్రంలోని దాదాపు 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో భవనాల నిర్మాణానికి మంత్రులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పునాదిరాయి వేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని కొందుర్గులో ఏర్పాటు చేయనున్న బడి భవనాలకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షాద్‌నగర్,మధిర, కొడంగల్, ఖమ్మం, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్ నగర్, మంథని, ములుగు, పాలేరు, వరంగల్, కొల్లాపూర్, అందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట్, స్టేషన్



ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, పరకాల, నారాయణ్ ఖేడ్, దేవరకద్ర, నాగర్ కర్నూల్, మానకొండూర్, నర్సంపేట నియోజకవర్గాల్లో శంకుస్థాపనలు జరిగాయి. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మం డల కేంద్రంలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇక్కడ రూ.125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. నల్లగొండలోని గందంవారి గూడెంలో ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు కోమటిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేసీఅర్‌పై విమర్శలు చేశారు. కేసీర్ ఫామ్‌హౌస్‌లో పడుకుంటే కేటీఆర్, హరీష్‌రావు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లలో ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వలేదని కేవలం ఈ కాలంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. తాము మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, ఉద్యోగాలు ఇస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా త్వరలోనే ఇస్తామని తెలిపారు.

## నటుడు షియాజీ షిండే రాజకీయ రంగప్రవేశం


ముంబై,అక్టోబర్11 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడటంతో అక్కడ కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అన్ని పార్టీలు చేరికలకు తెరలేపాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చోటామోటా నాయకులు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి మారుతున్నారు. ఈ క్రమంలో తాజాగా విలక్షణ నటుడు షియాజీ షిండే రాజకీయ రంగప్రవేశం చేశారు. శుక్రవారం ఆయన అజిత్ పవార్ వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అజిత్ పవార్ స్వయంగా కండువా కప్పి షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అజిత్ పవార్ వర్గం ఎన్సీపీ సీనియర్ నేతలు అందరూ పాల్గొన్నారు. కాగా మహారాష్ట్రలో ఏడాది చివరికల్లా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2021 ఎన్నికల్లో శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా.. బీజేపీ శివసేన, ఎన్సీపీని చీల్చి ప్రభుత్వాన్ని కొలువుదీర్చింది.ఏక్‌నాథ్ షిండే శివసేన నుంచి 42 మంది ఎమ్మెల్యేలను చీల్చి బీజేపీ పంచెన చేరి ముఖ్యమంత్రి కాగా, అజిత్ పవార్ ఎన్సీపీ నుంచి 8 మందిని చీల్చి ప్రభుత్వంలో ఉప




ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్నాడు. బీజేపీ చీలిక నేతలకు పదవుల ఆశచూసి ప్రభుత్వంలో భాగస్వామి అయ్యింది.

# గురుకుల పార్ట్ టైం టీచర్ల అండగా ఉంటాం ..

### మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి,
గురుకుల పార్ట్ టైం టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన నివాసంలో గురుకుల పార్ట్ టైం టీచర్లు కలిసి శాలువాతో సత్కరించడంతోపాటు వినతిపత్రం అందించారు. గతంలో పార్ట్ టైం టీచర్లను తొలగించినప్పుడు వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. అప్పటికప్పుడు పరిష్కరించి తిరిగి ఉద్యోగాలు పొందేందుకు ఎమ్మెల్యే సహకరించారని పార్ట్ టైం టీచర్లు తెలిపారు. తాజాగా ఉద్యోగ భద్రతతో పాటు వేసవి సెలవుల సమయంలో సైతం జీతం, సమాన పనికి సమాన వేతనం, ఇతర సదుపాయాలు కల్పించాలని పార్ట్ టైమ్ టీచర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. రెండు మూడు రోజుల్లో సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పార్ట్ టైం టీచర్లు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా పార్ట్ టైమ్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేష్ , వైస్ ప్రెసిడెంట్ బసవరాజు , సెక్రటరీ ఆంజనేయులు . విజయ్, శ్రీనివాసులు, రాజు, నవీన్, నరసింహ, గీత, నిర్మల దేవి, పద్మ, ఆంజనేయులు, విజయ్ వివిధ పాఠశాల,కళాశాల ప్రెసిడెంట్లు , పార్ట్ టైం టీచర్స్ పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం గ్యాస్ సిలిండర్లు ప్రొసీడింగ్స్ అందించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ,

### ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండడమే మా ప్రభుత్వ లక్ష్యం,





తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి,లిమక్తల్ నియోజకవర్గం మంతన్ గోడ్ గ్రామం లో మహా లక్ష్మి పథకం గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ లను లబ్ధిదారులకు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అందజేశారు అనంతరం గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క మంతన్ గోడ్ గ్రామానికి సుమారు 5 కోట్ల రైతు రుణ మాఫీ అయిందని అన్నారునియోజకవర్గ అబివృద్ధి లో భాగంగా 500 రూ"ల కె సిలిండర్ పథకంలో 474 మందికి ప్రొసీడింగ్ లు వచ్చాయి అని ఈ సందర్భంగా అన్నారు అదేవిదంగా ఇల్లు లేని ప్రతి పేదోడికి రానున్న రోజుల్లో ఇంది రమ్మ ఇండ్లు కూడా ఇస్తామని అన్నారు ఇట్టి కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు

### మొదటి బహుమతి అందజేసిన రవీందర్ రెడ్డి,



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి,లిమక్తల్ నియోజకవర్గం పారేవుల గ్రామంలో ప్రతి సంవత్సరం విజయదశమి సందర్భంగా నిర్వహించే నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి కుమారుడు వాకిటి అచ్యుత్ రామ్ ప్రారంభించాడు, అనంతరం వాలీబాల్ ఆటను ఆడి యువకులను ఉత్తేజపరిచిన అచ్యుత్ రామ్ ఇట్టి కార్యక్రమంలో పారేవుల గ్రామ పెద్దలు ,యువకులు పాల్గొన్నారు

# అచ్చంపేట నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్.

### - మొదటి విడత పైలట్ ప్రాజెక్టులో భాగంగా మంజూరు.

### -ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ డాక్టర్ మల్లు రవి.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 11):రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 28 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేట్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయనున్న సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ఉప్పునుంతల మండలం రాయచైడ్ గ్రామంలో 20 ఎకరాల స్థలంలో అన్ని వసతులతో నాలుగవ తరగతి నుండి 12వ తరగతి వరకు నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శుక్రవారం నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మరియు డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ ఓం వంశీకృష్ణ భూమి పూజ చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో విద్యాసంస్థల ఏర్పాటు ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం
సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అచ్చంపేట నియోజకవర్గం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



అచ్చంపేట ప్రాంతంలో విద్య ఉపాధి అవకాశాలు ఇరిగేషన్ ఇండస్ట్రీస్ లకే నా మొదటి ప్రాధాన్యత గా మహేంద్ర నాథ్ ను ఆదర్శంగా తీసుకొని నల్లమల్ల ప్రాంతాన్ని అచ్చంపేట ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనారిటీ గురుకులాలను ఒకేచోట నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్గా అభివృద్ధి చేయాలని, అప్పుడు గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ,



అజమాయిషీ మరింత సమర్థంగా నిర్వహించే వీలుంటుందని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావం ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి కలెక్టర్.

### - కుటుంబ సమేతంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్.
### -మెదక్ జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు కలెక్టర్.
### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.







తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 11:శుక్రవారం మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాతను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు .ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసా దాలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఏడుపాయల వనదుర్గ అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని విజయదశమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు వివిధ అలంకరణలతో భక్తులకు దర్శనమిస్తారని భక్తులు దర్శించుకుని పునీతులు కావాలని ఆకాంక్షించారు.
కలెక్టర్ వెంట ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 11:మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొడిచన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి హెచ్ సి లోని రక్త పరీక్షల గదులు, ఇన్ పేషెంట్ వార్డులను పరిశీలించారు. ప్రతిరోజు హాస్పిటల్ కు ఎంతమంది రోగులు వస్తున్నారని, ఈ నెలలో ఎన్ని డెలివరీ ల లక్ష్యం ఉందని, ఇప్పటిదాకా ఎన్ని చేశారని సంబంధిత వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.

# ధర్మాపురంలో ఘనంగా సద్దుల బతుకమ్మ





పెన్ పహాడ్, అక్టోబర్? 11 (తెలంగాణ కెరటం): సంస్కృతి సంప్రదాయాలకు ప్రతి రూపం, ప్రకృతిని పూజించే పవిత్రమయిన బతుకమ్మ చివరి రోజు అయిన బతుకమ్మ వేడుకలు మహిళలు గురువారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిదో రోజు సాయంత్రం హట్ట హసంగా నిర్వహించిన బతుకమ్మ వేడు కలో మహిళలు అందరూ కలిసి మెలిసి అడి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. సద్దులబతుకమ్మ రోజు తీరు ఒక్క పులతో అత్యంత భక్తి శ్రద్ధలతో బతకమ్మలను పేర్చి వాటి చుట్టూ ఆట పాటలతో బతకమ్మ బతకమ్మ ఉయ్యాలో అంటూ సందడి చేశారు. బతకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో నీ ప్రతి ఇంటి ఆడపడుచులు రాకతో గ్రామములో సందడి నెలకొంది. సద్దుల బతుకమ్మ చివరి రోజు కావటంతో గ్రామ ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వారికి ఏ ఇబ్బంది కలగకుండా గ్రామ పంచాయితీ కార్యదర్శి సమక్షంలో గ్రామ సిబ్బంది లైట్లని పెట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా సజావుగా సాగే విధంగా అందరూ సహకరించారు

# బిసి కాలనీలో వైభవంగా శివ పార్వతి కళ్యాణం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 11 : దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని 20,వ వార్డు, బీసీ కాలనీ సంక్షేమ యువజన సంఘం అధ్వర్యంలో గురువారం శివ పార్వతి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లె అజయ్, రవిశంకర్ లత, అధ్యక్షులు వాసాల సంతోష్, ఉపాధ్యక్షులు అన్వేష్, కోశాధికారి ప్రవీణ్, నరేష్, సహాయ కార్యదర్శి ప్రవీణ్, రాజేష్, మిట్టపల్లి రాజశేఖర్, గొల్లపెల్లి అశోక్, రాజారెడ్డి, నాగార్జున శ్రావణ్, మాధవ్, నవీన్, అశోక్, సాయి, మనీష్, ఉదయ్, వివేక్, అనిల్, విజయ్, వికాస్, ఆకాష్, శ్రీకాంత్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత పారిశ్రామిక చరిత్రలో రతన్ టాటా ఓ శకం

**రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**



పెన్ పహాడ్ (తెలంగాణ కెరటం) గురువారం ఒక కార్యక్రమములో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు గాయం కరుణాకర్ రెడ్డి. తెలంగాణా కెరటం ప్రతినిధితో మాట్లాడుతూ భారత పారిశ్రామిక చరిత్రలో రతన్ టాటా ఒక లెజెండ్ అని ఆయన మృతి ప్రపంచానికి తీరని లోటని ఈ రోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని రతన్ టాటా వ్యాపార రంగంలో అగ్రగామిగానున్న నిబద్ధత ,విలువలకు కట్టుబడిన ఒక గొప్ప వ్యక్తి గానే కాకుండా టాటా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదవారికి, అట్టడుగు బలహీన వర్గాలకి అలాగే విద్య, వైద్య ,గ్రామీణ అభివృద్ధి రంగాలలో తన సంపాదనలో 65% శాతం ఖర్చు పెట్టే వారు తన కంపినీలలో పని చేసే ఉద్యోగులను తన కుటుంబ

సభ్యుల వలె చూసుకొనే వాడు దేశం నలుమూలల తన వ్యాపార సామ్రాజ్యాన్ని నెలకొల్పాడు అయిన తను హంగు ఆర్భాటాలకు పోకుండా సాధ సిదాగ త్రిబుల్ బెడ్ రూములో తన జీవనం కొనసాగించేవాడు అట్టడుగు వర్గాల వారు కారు కొనుక్కోలేని వారి కోసం ఒక లక్ష రూపాయలతో కొనేల నానో కారుని సృష్టించిన ఘనత కూడా రతన్ టాటా గారిది అని తనకు పద్మ విభూషణ్ తో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక గౌరవ పురస్కారాలు అందుకున్నా రతన్ టాటా మాన మధ్య లేకపోవటం అని తెలంగాణా రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాయం కరుణాకర్ రెడ్డి అన్నారు.

# నేడు కొండారెడ్డిపల్లికి సీఎం రాక.





తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 11):విజయదశమి సందర్భంగా నేడు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి రానున్న సందర్భంగా శుక్రవారం ముఖ్యమంత్రి భద్రతాధికారి అడిషనల్ ఎస్పీ లక్ష్మీకాంతరావు, నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ లతో కలిసి కలిపాడ్ ను పరిశీలించారు. సీఎం రాక సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సీఎం రాక సందర్భంగా కొండారెడ్డిపల్లి గ్రామం రూపులే రూపురేఖలు మారాయి. గ్రామానికి వెళ్లే రహదారి గ్రామంలోని రహదారులు పూర్తి శుభ్రంగా చేశారు. అన్ని ఏర్పాట్లను అధికారులతో కలిసి సీఎం సోదరుడు కొండల్ రెడ్డి కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర నాయకులు సురభి నవీన్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 11 : కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల మండల అద్యక్షులు పంచరి విజయ్ కుమార్, బీజేపీ, బిజేవైయం నాయకులు, వివిధ మోర్చాల పదాధికారులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు

- రతన్ టాటాకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలి
-కాంగ్రెస్ మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.వసీ ఊర్ రెహమాన్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 11 : రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. వసీ ఊర్ రెహమాన్పేర్కొన్నారు. రతన్ టాటా మృతితో దేశం ఒక గొప్ప వ్యక్తినిక ోల్పోయిందన్నారు. దేశం గర్వించే వ్యాపార శిఖరం, గొప్పమేధావిగా ఎన్నో కొత్త ఆవిష్కరణలకు సృష్టికర్తగా, కోట్లాది మంది యువతకు ఉపాధి కల్పిం చడమే కాకుండా వారిసృజనాత్మకతను వెలికి తీసిన గొప్ప పారిశ్రామిక వేత్త అనిపేర్కొన్నారు. వారు సంపాదించిన డబ్బులో సమాజ సేవకుఅధికంగా వినియోగిస్తూ, దాన ధర్మాలు చేయడంలో అపర దాన కర్ణుడిగా పేరొందారన్నారు. ఎంత ఎదిగినా నిరాడంబరంగా సాగిన వారి జీవనం ఎందరికో ఆదర్శ నీయమన్నారు. జాతి గర్వించదగ్గ వ్యక్తి రతన్ టాటా అని, ఆయన మరణ వార్త విని ఎంతో బాధపడ్డానని, ప్రముఖ పారిశ్రామికవేత్తగా ఆయన ఉద్యోగ కల్పనకు ఎనలేని కృషి చేశారని, ఆయన ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు. ఇలాంటి మహోన్నత వ్యక్తికి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకత్వంలోనూ దాతృత్వంలోనూ చెరగని ముద్ర వేసిన ఆయన జ్ఞాపకాలు మనతో ఎప్పటికీ ఉంటాయని,ఉన్నత భావాలు గల మానవతావాదిని కోల్పోవడం తీవ్ర విచారకరమని, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆయనఆకాంక్షిస్తూ, వారి కుటుంభ సభ్యులకు వసీ ఊర్ రెహమాన్సానుభూతిని తెలిపారు.

# విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.




తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 11:
మెదక్ ప్రజలకు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటున్నామని అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటిందన్నారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని కోరుకున్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటూ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గారు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# రతన్ టాటాకు భారతరత్న ప్రకటించాలి




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 11 : ప్రముఖ వ్యాపారవేత్త, పరిశ్రమల అధినేత, దివంగత రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో దివంగత నేత రతన్ టాటాకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రతన్ టాటా దేశానికి ఎన్నో సేవలు అందించారని, రతన్ టాటా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలు కలిగిన వ్యక్తి అని తెలిపారు. ఆయన వ్యాపార, పరిశ్రమలలో వచ్చే లాభాలను ప్రజా అవసరాలకు అందించే వారని అన్నారు. ఆయన వివిధ స్వచ్ఛంద సంస్థలకు లక్షల కోట్ల రూపాయల విరాళం అందించారన్నారు. ప్రతి వంద రూపాయల్లో 65 రూపాయలు వివిధ సంక్షేమాల కోసం అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన ప్రజా సేవ కోసమే తపించేవాడని ప్రజలకు కావలసిన విద్య ,వైద్యం, గ్రామ అభివృద్ధి కోసం నిధులు ఇచ్చేవారన్నారు. అలాంటి మహా మనిషికి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, గురుమంతుల నారాయణ, సామల వేణుగోపాల్, ఎడ్ల ప్రభాకర్, దామ శ్రావణ్, జాగిలం శంకర్, సామల దశరథం తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత విగ్రహ ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 11 : హైదారాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో హిందువుల ఆరాధ్య దైవమైన దుర్గామాత విగ్రహ ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముల్లోకాలు కొలిచే దుర్గామాత విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా ఘోరమని ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యులర్ ప్రభుత్వం అని గొంతు చించుకునే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు హిందువుల దేవి దేవతల మీద దాడులు చేస్తుంటే కళ్ళు మూసుకుని చోద్యం చూస్తున్నాయని అన్నారు. సెక్యులర్ అనే పదం ఒక వర్గానికి చెందిన వారికి మాత్రమే వర్తిస్తుందా హిందువులపై దాడి జరిగినప్పుడు సెక్యులర్ అనే పదం వర్తించదా అని ప్రశ్నించారు. అమ్మ వారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని, హిందువుల పైన, హిందూ దేవాలయపై దాడులు చేసే వారిని కఠినాతి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# అచ్చంపేట మార్కెట్ కు మూడు రోజులపాటు సెలవులు.



తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 11):
అచ్చంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కు మూడు రోజులపాటు సెలవులు ప్రకటించడం జరిగిందని మార్కెట్ కార్యదర్శి నరసింహులు శుక్రవారం తెలిపారు. దసరా పండుగ సందర్భంగా సెలవులు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈనెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు మూడు రోజులు సెలవులు ప్రకటించడం జరిగిందని, ఈ సందర్భంగా మార్కెట్లో క్రయవిక్రయాలు ఎలాంటివి జరగవు అని ఈ విషయాన్ని రైతులు గమనించి తమ ధాన్యాన్ని మార్కెట్కు తీసుకురావద్దని కోరారు.

# నల్లమల్ల మహా బతుకమ్మ మ్యూజికల్ నైట్ ప్రోగ్రాం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఎంపీలు.



తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 11):అచ్చంపేట పట్టణం లోని ఎన్టీఆర్ స్టేడియం వెనకాల గల చితరాల గుట్టలో శుక్రవారం సాయంత్రం నిర్వహిం చనున్న నల్లమల మహా బతుకమ్మ మ్యూజికల్ నైట్ ప్రోగ్రాం ఏర్పాట్లను శుక్రవారం ఉదయం నాగర్కర్నూల్ పార్ల మెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కలిసి పనులను పరిశీలించారు.

## దుర్గామాత మండపం వద్ద మహా అన్నప్రసాదం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి అక్టోబర్ 11:
పట్టణంలోని ఛావడి ప్రాంగణంలో దేవి స్నేహ యూత్ వారి ఆధ్వర్యంలో దుర్గమ్మమాతను ప్రతిష్టించగా శుక్రవారం మండపం వద్ద పట్టణానికి చెందిన అయిత రాణి -సంపత్ గుప్తా దంపతుల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పంచామృత అభిషేకాలు, వస్త్రాదరణ, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. 9 రోజులు దుర్గామాత సేవలో నిమగ్నమైన స్వాములకు, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంపత్ గుప్తా సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు, స్వాములు, గ్రామ పెద్దలు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమంతో పాటు తీర్ధ ప్రసాదలను స్వీకరించారు.

## రాశి సీడ్స్ తో అధిక లాభాలు రైతుకు వెన్నెముకగా రాశి సీడ్స్,బండల లాలయ్య అనే రైతును సన్మానించిన డి ఎం సి, మేనేజర్ శ్రావణ్ కుమార్.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 11బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామంలో బండల లాలయ్య అనే రైతు పొలంలో, పత్తి పంటకు రాశి సీడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు క్షేత్ర స్థాయిలో అయన పొలంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఎం సి మేనేజర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాసి స్విఫ్ట్ అనే విత్తనం తొందరగా కాపుకు వచ్చి, రెండో పంట వేసుకునే విధంగా రైతులకు అనుకూలంగా ఉంటుందని, మరియు ఎక్కువ కాయలు నిలుపుకునే సామర్థ్యం కలదని,తద్వారా రైతులకు అధిక దిగుబడి ఇచ్చే రకం సీడ్స్ అని వివరించారు.రైతుకు వెన్నెముక రాశి సీడ్స్ అని దీనివలన రైతు అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా రైతు బండల లాలయ్య అనే రైతును గ్రామస్తుల సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, తాండూర్ పి వో మహేష్, తదితరులు పాల్గొన్నారు...

## సౌత్ ఆఫ్రికా బతుకమ్మ సంబరాలలో అలరించిన రసమయి ధూందాం..





తెలంగాణ కెరటం, బెజ్జంకి ప్రతినిధి అక్టోబర్ 11 :
మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సౌత్ ఆఫ్రికాలో ధూందాం చేశారు. సౌత్ ఆఫ్రికాలోని జోనస్ బర్గ్ టాసా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ మరియు దసరా వేడుకల ఆహ్వానం మేరకు రసమయి గత వారం రోజులుగా అక్కడే పర్యటిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గురువారం రోజు రాత్రి జోనస్ బర్గ్ లోని తెలంగాణ ఆడబిడ్డలు అత్యంత వైభవంగా ఆనందోత్సాలతో జరుపుకున్న బతుకమ్మ సంబరాలలో రసమయి తన ఆటా, పాటలతో విశేషంగా అలరించారు. ఈ సందర్భంగా టాసా తెలంగాణ ప్రజలు డాక్టర్ రసమయి బాలకిషన్ ను ఘనంగా సన్మానించడం జరిగింది.

# వంజరి కుల విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో రాణించాలి

**తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం డైరెక్టర్ బొమ్మెల శంకర్**

**రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన వంజరి కుల విద్యార్థినిలకు నగదు ప్రోత్సాహకాలు అందజేత**




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 11 : వంజరి కుల విద్యార్థులు సమాజంలో విద్యకు ప్రముఖ్యతను గుర్తించి ఉన్నత చదువుల్లో ఉత్తమ ప్రతిభతో రానించాలని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం డైరెక్టర్ బొమ్మెల శంకర్ అన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకొని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం పదవ తరగతి మొదలుకొని ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిపిఏ, స్టేట్ ర్యాంకులు సాధించిన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ వంజరి కుల విద్యార్థినిలకు ఒక్కొక్కరికి నగదు రూ.లు 10,000/- ప్రోత్సాహకాలు అందజేస్తుండగా గత విద్యాసంవత్సరం 2023 - 2024 కు గాను జగిత్యాల జిల్లాలో జీపిఏ, స్టేట్ ర్యాంకులు సాధించిన వంజరి విద్యార్థినిలకు రాష్ట్ర సంఘం ద్వారా మంజూరైన నగదు ప్రోత్సాహకాలు అందజేసే కార్యక్రమాన్ని శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో రాష్ట్ర వంజరి సంఘం డైరెక్టర్, జగిత్యాల జిల్లా వంజరి సంఘం అధ్యక్షులు బొమ్మెల శంకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర డైరెక్టర్ లు ఆరె శంకర్, ముస్కరి తుకారాంలు ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా బొమ్మెల శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉన్నత చదువుల్లో రానించిన వంజరి భావితరాల విద్యార్థులకు తన చేతులమీదుగా ఈ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అంద జేయడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. సామజిక వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న వంజరి కుసుమాలు పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో,
సాధారణ విద్యాసం స్థలలో చదివినా కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులకు దీటుగా చదువుల్లో రానిస్తూ ఉత్తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. అయితే పాలకులు, ప్రభుత్వాలు గుర్తించి చేయూతనిస్తే వంజరి కుల విద్యార్థులు మరింత మెరుగ్గా చదివి సమాజానికి ఉపయోగ పడుతూ దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు. వంజరి విద్యార్థులు ఇదే స్పూర్తితో మరిన్ని పోటీ పరీక్షల్లో నెగ్గి జీవితంలో డాక్టర్లుగా, ఇంజనీర్, శాస్త్రావేత్తలుగా దేశానికి సేవ చేయాలనీ బొమ్మెల శంకర్ ఆకాంక్షిం చారు అనంతరం నగదు పురస్కారాలను అందుకొన్న విద్యార్థినిలను నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగదు ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు తెలంగాణ వంజరి సంఘం అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కంధారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్ మరియు రాష్ట్ర, జిల్లా సంఘాల కార్యవర్గమునకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం డైరెక్టర్ లు ఆరె శంకర్, ముస్కరి తుకారాం, జిల్లా నాయకులు నవాతు రాజేందర్, లవంగ సాగర్, నల్లా వెంకటేశ్వర్లు వివిధ మండలాల నుండి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**రిమాండ్ కు తరలింపు.- తూప్రాన్ డిఎస్పీ వెంకట్ రెడ్డి.**





తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 11:
అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు పట్టుకునీ శుక్రవారం రిమాండ్ కు తరలించిన సంఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది.
మెదక్ జిల్లా చిన్నశంకరంపేట పోలీస్ స్టేషన్లో, తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి ,రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్ తో,కలిసి పోలీస్ స్టేషన్ చా%శీ%బర్లో మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి స్థానిక విలేకరుల సమావేశంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత నెలలో తొమ్మిదవ తేదిన నాలుగు దొంగతనాలు జరిగాయనీ, ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డి పేట్,మెదక్ నియోజకవర్గం హవేలీ ఘనపూర్,చిన్నశంకరం పేట,చేగుంట మండలాల్లోని ఆలయాల్లో దొంగతనాలు జరిగాయన్నారు.శుక్రవారంఉదయం చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లివద్దవాహనాల తనిఖీ చేస్తుండగా అనుమాన స్పదంగా టాటా మంజా కార్ తప్పించుకొనే ప్రయత్నం చేశారని,అనుమాని తులను పట్టుకొని విచారించగా, వారి వద్ద దేవుళ్ళకు సంబంధించిన బంగారు,వెండి, ఆభరణాలుదొరికాయన్నారు.మహారాష్ట్ర నాందేడ్ చెందిన అస్లాం, షేక్ ఇలియాస్, షేక్ సమీర్ ముగ్గురు దొంగలను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.
ఆ ముగ్గురు పాత నేరస్థులేనని తెలిపారు.వారి వద్ద
మూడు సెల్ ఫోన్,కార్, ఐదు లక్షల 50 వేల రూపాయల విలువచేసే బంగారు వెండి ఆభరణాల రికవరీ చేశామన్నారు.నెల రోజుల్లో దొంగలను పట్టుకోవడంపై పోలీస్ లను ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అభినందనందించి రివార్డ్ అందించారు.ఆలయాల్లో సీసీ కెమెరాలు అమర్చాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు సంసిద్ధంగా ఉండాలి

- అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి.
- ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ పనులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 11):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం దసరా పండుగ రోజున ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా వారి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామానికి వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని సంబంధిత శాఖల అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో గల వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ భవనం నందు ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్ దేవ సహాయం, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు ప్రతి విభాగానికి ఒక అధికారిని నియమిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రోడ్లు మరమ్మత్తులు, రెడ్ కార్పెట్లు, నిరంతరాయ విద్యుత్తు, పుష్పలంకారణ, వైద్య శిబిరాలు, అంబులెన్సు, సీటింగ్, మొబైల్ టాయిలెట్స్, పాసులు వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేస్తుకుంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. అధికారులను సమన్వయం చేస్తుకుంటూ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను పరిశీలిస్తూ పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టరు తెలిపారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అలాగే ముఖ్యమంత్రి తిరిగి వెళ్ళే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు కలెక్టర్ చేశారు. గ్రామంలో ముఖ్యమంత్రి ప్రారంభించే అభివృద్ధి పనులను కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పలు రకాల సూచనలు సలహాలను అందజేశారు.

## అచ్చంపేట పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో భ్రమరాంబ మరియు కన్యకా పరమేశ్వరి ఆలయంలో భ్రమరాంబ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ అనురాధ.







తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 11):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలోని మరియు భ్రమరాంబ దేవస్థానంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని, అంబ గుడి దేవస్థానంలోని,
దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సి బి ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు ప్రజలు, పాల్గొన్నారు.


## మెదక్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు.

ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 11:మెదక్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటాము చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటింది జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటూ మీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు విజయదశమి శుభాకాంక్షలు .

## దేశ రక్షణలో కీలక భూమిక పోషించే భారత నావికాదళం (ఇండియన్ నేవీ )



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (అక్టోబర్ 11)
వికారాబాద్ జిల్లా దామగుండంలో నిర్మించ తలపెట్టిన రాడార్ ప్రాజెక్ట్ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆహ్వానం అందించారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి , దామగుండం రాడార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ బీర్ సింగ్ , నేవీ ఉన్నతాధికారులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి గారిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 15న పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండలం దామగుండంలో నేవీ రాడార్ ప్రాజెక్టు పనుల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.

## నేడు సీఎం కొండారెడ్డిపల్లి కి రాక సందర్భంగా జిల్లా ఎస్పీతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 11):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి విజయదశమి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామానికి రానున్న సందర్భంగా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఏర్పాట్లను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత గ్రామం పర్యటన దృష్ట ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.మొట్టమొదటగా రాష్ట్ర ముఖ్యమంత్రి హెూదాలో స్వగ్రామానికి రానున్న సందర్భంగా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం హెలిపాడ్ ను పరిశీలించారు.

## బాధ్యత కుటుంబానికి ఆర్థిక సాయం.


చేగుంట మండల వడియారం మాదరబోయిన అశోక్ ముదిరాజ్ కుటుంబానికి ఆర్థిక సాయం.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 11:మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామంలో మాదర బోయిన అశోక్ ముదిరాజ్ మరణించిన విషయం తెలుసుకొని జిల్లా ముదిరాజ్ మహాసభ చేగుంట ముదిరాజ్ మహాసభ వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. వారి కుటుంబ సంబంధించి మండలంలోని ఉన్న ప్రతి ముదిరాజ్ బాంధవుడు ఆర్థిక సాయం అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు ముదిరాజ్ మహాసభ మెదక్ జిల్లాఅధ్యక్షుడు పుట్టి రాజు ముదిరాజు తన వంతు సహాయంగా అందించడం జరిగింది.అంతేకాకుండా వారి పిల్లల చదువుల కోసం తన వంతు సాయం అందిస్తానని పుట్టి రాజు ముదిరాజు ముదిరాజ్ తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బెదరమైన నాగభూషణం ముదిరాజ్, తలారి బిక్షపతి ముదిరాజ్, జింక శీను ముదిరాజ్,మాజీ మండల రైతు సమన్వయ కమిటీ చైర్మన్ బోన్ల నరసింహులు ముదిరాజ్, సోమ వెంకటేశ ముదిరాజ్, వడియారం ముదిరాజ్ కమిటీ పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ భక్తి భావం ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి కలెక్టర్.

- కుటుంబ సమేతంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా - మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్.
-మెదక్ జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు కలెక్టర్.
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.




తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 11:శుక్రవారం మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాతను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు పూర్ణ కుం భంతో ఘనస్వాగతం పలికాం ం.ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఏడుపాయల వనదుర్గ అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని విజయదశమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు వివిధ అలంకరణలతో భక్తులకు దర్శనమిస్తారని భక్తులు దర్శించుకుని పునీతులు కావాలని ఆకాంక్షించారు.కలెక్టర్ వెంట ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేబర్తి గ్రామాన్ని సందర్శించిన డిఆర్డీఓ.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి అక్టోబర్(11)
మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామాన్ని డిఆర్డీఓ జయదేవ్ ఆర్యా సందర్శించడం జరిగింది. ఉపాధి హామీ సిబ్బంది మరియు మహిళా సంఘాల సిబ్బంది తో రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది. 2025-26 ప్రణాళికలో భాగంగా చేయవలసిన పనుల గురించి చర్చించి రికార్డులను పరిశీలించారు,మహిళా సంఘాల భాగస్వామ్యం గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిడి శివాజీ, క్వాలిటీ కంట్రోల్ సంతోష్, ఏపీవో, ఈసీ పరశు రాం, ఏపీఎం బాబురావు, టెక్నికల్ అసిస్టెంట్లు,కార్యదర్శి మాధవ్ జాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్, ఐకెపి సీసీలు,మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మాల ఉద్యోగుల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 27న చలో నగర్ కర్నూల్ కార్యక్రమం.



తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 11):ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాల ఉద్యోగుల, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 27న చలో నాగర్ కర్నూల్ కార్యక్రమం చేపట్టనున్నట్లు జిల్లా మాల ఉద్యోగుల సంఘం నేతలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని పివి రావు భవన్ లో శ్రీ వర్గీకరణ వ్యతిరేక కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా నాగర్కర్నూల్ ఎంప్లాయిస్ నేతలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వెతికిస్తూ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని మాలలంతా భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సామ రమేష్, డివిజన్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పాత్కుల శ్రీశైలం, బుడిగమల్ల లింగమయ్య మధ్యల దివాకర్ తైలి బాలస్వామి సలువాది అంతయ్య విష్ణు నందు లింగమయ్య గారు గాజుల వెంకటేష్ నర్మల రవీందర్ ప్రభాకర్ నరసింహ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ, డిసిసి అధ్యక్షులు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 11):నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన బతుకమ్మ వేడుకలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుల్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ నాగర్ కర్నూల్ డా.మల్లు రవి తో కలిసి డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో మహిళలు వివిధ రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఉంచి బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందంగా జరుపుకున్నారు అనంతరం భారీ ఊరేగింపుగా వెళ్లి బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## శమీ పూజ, సాయిబాబా పుణ్యతిథి ఏర్పాట్లను పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 11 : కోరుట్ల పట్టణంలో విజయదశమి సంద ర్భంగా జంబి గద్దె వద్ద శనివారం నిర్వహించనున్న శమీ పూజ, ఆదివారం రోజు సాయిబాబా ఆలయంలో జరిగే సాయిబాబా పుణ్య తిథి వేడుకల ఏర్పాట్లను కాం గ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం పరిశీలించారు. ఇటీవల జంబి గద్దె ఆధునీకరణ కోసం 06 లక్షల రూపాయలు నిధులు మంజూరు కాగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మున్సిపల్ కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఎంబేరి నాగభూషణం, నాయకులు అన్నం అనిల్, ఆడెపు మధు, పుప్పాల ప్రభాకర్, వెంక గౌడ్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దిన పత్రిక
TELUGU DAILY NEWS PAPER



# చిరుతపులి దాడి..

## మరో చిన్నారి మృతి

లక్నో: ~~చిరుతపులి దాడిలో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది~~. పశు గ్రాసం తీసుకొచ్చేందుకు తల్లితో కలిసి అటవీ ప్రాంతానికి వెళ్లిన బాలికపై.. చిరుత ఒక్కసారిగా దాడి చేసి..
ఈడ్చుకెళ్లింది. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్ జిల్లాలో శుక్రవారం జరిగింది. నహ్తౌర్ ప్రాంతంలోని మల్కాపూర్ గ్రామానికి తాన్య(8) అనే చిన్నారి పశుగ్రాసం సేకరించేందుకు తల్లితో కలిసి ఉదయం 8 గంటల సమయంలో సమీపంలోని అటవీ ప్రాంతానికి వెళ్లింది.అయితే అదే సమయంలో చిరుత ఒక్కసారిగా బాలికపై దాడి చేసి.. తాన్యను రోడ్డుపై నుంచి ఈడ్చుకెళ్లింది. వెంటనే చిన్నారి తల్లి, ఇతర గ్రామస్థులు కర్రలతో చిరుతను వెంబడించారు. దీంతో భయపడిన చిరుత.. చిన్నారిని వదిలి వెళ్లిపోయింది. బాలికను వెంటనే ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే ఆమె తీవ్ర గాయాలతో మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం పంపినట్లు నహ్తౌర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ధీరజ్ సింగ్ తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. చిరుతపులిని గుర్తించడానికి కెమెరా ట్రాప్‌లను, థర్మల్ డ్రోన్‌లను ఉపయోగిస్తున్నట్లు ఫారెస్ట్ డివిజన్ అధికారి పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాగా ఇటీవల చిరుత దాడిలో యూపీలోని లఖింపూర్ ఖేరీలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# రతన్ టాటాకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలి

**బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు బిగుళ్ల మోహన్**



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం అక్టోబర్ 11 : రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని బీఆర్ఎస్ పార్టీ యూత్ మండలాధ్యక్షులు బిగుళ్ల మోహన్ అన్నారు. రతన్ టాటా మృతితో దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని, దేశం గర్వించే వ్యాపార శిఖరం, గొప్ప మేధావిగా ఎన్నో కొత్త ఆవిష్కరణలకు సృష్టికంతగా, కోట్లాది మంది యువతకు ఉపాధి కల్పిం చడమే కాకుండా వారి సృజనాత్మకతను వెలికి తీసిన గొప్ప పారిశ్రామికవేత్త అని అన్నారు. ఆయన సంపాదించిన డబ్బులో సమాజ సేవకు 65% వినియోగిస్తూ, దాన ధర్మాలు చేయడంలో అపర దాన కర్ణుడిగా పేరొందారు. ఎంత ఎదిగినా నిరాడంబరంగా సాగిన వారి జీవనం ఎందరికో ఆదర్శనీయమని, భారత జాతి గర్వించదగ్గ వ్యక్తి రతన్ టాటా అని, ప్రముఖ పారిశ్రామికవేత్తగా ఆయన ఉద్యోగ కల్పనకు ఎనలేని కృషి చేశారని, ఎంతోమందికి ఆయన స్ఫూర్తి అని, ఇలాంటి మహోన్నత వ్యక్తికి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న ఇవ్వాలని మోహన్ డిమాండ్ చేశారు. నాయకత్వంలోనూ, దాతృత్వంలోనూ చెరగని ముద్ర వేసిన రతన్ టాటా గొప్ప మానవతావాది అని, ఆయనను కోల్పోవడం తీవ్ర విచారకరమని, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మోహన్ ఆకాంక్షించారు.

# విజయానికి చిహ్నంగా దసరా.

**పండుగ శుభాకాంక్షలు తెలిపిన మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి.**



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 11:దసరా పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి మెదక్ జిల్లా ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉన్నదని చెప్పారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకే చోట గుమికూడి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.
శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని అన్నారు.మెదక్ జిల్లా నిత్య విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు జిల్లా ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని దుర్గామాతను ప్రార్థించారు.

# పత్రికల కొనుగోళ్లు...ప్రకటనల్లో భారీ అవినీతి

**అన్నింటిపైనా విచారణ చేయిస్తున్నాం -కొత్త ఛాంబర్‌లోకి ప్రవేశించిన మంత్రి పార్థసారథి**

అమరావతి,అక్టోబర్11 గత ప్రభుత్వ హయాంలో పత్రికల కొనుగోళ్లు, ప్రకటనల విషయంలో అవతవకలు జరిగాయని, నిధులు అక్రమంగా మళ్లాయని సమాచార,, గృహనిర్మాణ శాఖమంత్రి మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. శుక్రవారం మంచి రోజు కావడంతో ఆయన తన పేషీలోకి ప్రవేశించారు.
గత వైసీపీ ప్రభుత్వం అవినీతిలో విప్లవం సృష్టించిందని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. అత్తారింటికి దారేది తరహాలో రాష్ట్రంలోని సంపద అంతా తన ఇంటికి వచ్చేలా గత పాలకులు ప్రణాళికలు రచించుకున్నారని ఎద్దేవా చేశారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ మొదటి అంతస్తులోని తన కార్యాలయంలో శుక్రవారం నాడు మంత్రి పార్థసారథి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తన చాంబర్ పనులు పూర్తికాకపోవడంతో తాత్కాలిక చాంబర్‌లో విధులు నిర్వహించారు. తాజాగా చాంబర్ పనులు పూర్తవ్వడంతో ఇవాళ కొత్త చాంబర్‌లోకి మారారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పరిపాలనలో చేసిన తప్పులను ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతున్నారని తెలిపారు.జగన్ ప్రభుత్వ హయంలో ఐ అండ్ పిఆర్ శాఖ, అడ్వర్టయిజ్‌మెంట్ విషయంలో అవలంబించిన విధానాన్ని మంత్రి తప్పుపట్టారు. గత ప్రభుత్వ హయంలో 200 రూపాయలు ఓ పత్రిక కొనుగోలు చేయాలని ఇచ్చారని.. దానిపై విచారణ జరుగుతోందన్నారు. అది కూడా ఫలానా పత్రిక కొనాలని అనధికారికంగా నిర్ధేశిరచారనే సమాచారం ఉందన్నారు. అందుకే ముందుగా 200 రూపాయలు ఇచ్చే జీవోను రద్దు చేశామని వెల్లడించారు. కొన్ని పత్రికలకు అర్హత లేకపోయినా కోట్ల రూపాయలు ప్రకటనలు ఇచ్చారని, ఇంకొన్ని పత్రికలు న్యూట్రల్‌గా ఉన్నా యాడ్స్ ఇచ్చి పేమెంట్ చేయలేదని.. చివరకు వారే వెనెక్కి తగ్గేలా నీచమయిన పద్దతిని అవలంబించారని మంత్రి కొలుసు మండిపడ్డారు. తనకు మంత్రిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, లోకేష్‌కు, డిప్యూటీ సిఎం పవన కళ్యాణ్, ప్రధాని మోదీకి మంత్రి కొలుసు పార్థ సారధి ధన్యవాదాలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో ముఖ్యమంత్రి గత ప్రభుత్వం నుంచి వచ్చిన పరిస్థితులు చక్కదిద్దాడానికి కృషి చేస్తున్నారన్నారు. రాష్టాన్ని అప్పల ఊబిలో దించేసి.. ఆదాయ వనరులు వచ్చే అవకాశాన్ని, అభివృద్ధి చేకుండా చేశారని ఆరోపించారు. యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని, ఈ పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు రాష్టాన్ని పట్టాలు ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారని, మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచడం, మూడు నెలల బకాయిలను కలిపి రూ.7 వేలు ఇచ్చామని ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థ సారధి గుర్తు చేశారు. మంచి నాయకత్వం రాష్టానికి ఉంటే ప్రభుత్వ ఉద్యోగులు మంచి ఫలితాలు తేగలరని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒకే రోజున 65 లక్షల మందికి పెన్షన్‌ను ప్రభుత్వోద్యోగులకు పంపిణీ చేశారని, గతంలో బకాయిలు ఉన్నాయి కదా .. ఈ ప్రభుత్వానికి భాధ్యత లేదు అని భావించ లేదన్నారు. రైతులు ఇబ్బందులు పడోద్దని భావించామని, అందుకే గత ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.1600 కోట్లు రైతులకు బకాయిలు ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేశామని, పాఠశాలల్లో విద్య బ్రహ్మండంగా చేశాం అని చెప్పారు. కేవలం బిల్డింగ్‌లు, రంగులు, గోడల నిర్మాణం తప్పితే ఏమీ చేయలేదని వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. విద్య అంటే భవనాలు, రంగులు కాదని, విజ్ఞానాన్ని పంచడమని, 16,700 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ కోసం చర్యలు తీసకుంటున్నామని మంత్రి కొలుసు పార్థ సారధి అన్నారు. అభివృద్ధిని అందిపుచ్చుకునేలా యువతి యువకులను సిద్ధం చేయాలని, పౌరుల తలసరి ఆదాయాన్ని, జిడిపిని పెంచాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలను కేవలం సంక్షేమ పథకాలపైనే ఆధారపడకుండా వారికి బంగారు భవిష్యత్తును ఏర్పాటుచేస్తున్నామని, మేము బ్రహ్మండంగా చేశామని గత ప్రభుత్వం చెపుతూ ఆ పేరుపై దోపిడీ చేసిందని ఆరోపించారు. పదిన్నర లక్షల కోట్ల రూపాయలు అప్పుల ఊబిలోకి రాష్టాన్ని గత ప్రభుత్వం దించేసిందని విమర్శించారు. చివరికి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో కరెప్షన్ లేదని, గత పాలకులు చెపుతూ కరప్షన్‌ను కేంద్రీకృతం చేశారన్నారు. అత్తారింటికి దారేది తరహాలో అంతా తమ ఇంటికే అని వ్యవహరించారని, కరప్షన్‌ను కూడా విప్లవాత్మక పద్దతుల్లో గత ప్రభుత్వం చేసిందని విమర్శించారు. హౌసింగ్ విషయంలో కేంద్రం ఇచ్చిన నిధులను జగన్ ప్రభుత్వం దారిమళ్లించిందని,, పేదలకు అన్యాయం చేసిందని మంత్రి కొలుసు పార్థ సారధి విమర్శించారు. చంద్రబాబు హయంలో రెండున్నర లక్షల యూనిట్లు ఉంటే దాన్ని లక్ష 80 వేలకు చేర్చారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలకు గృహనిర్మాణంలో 50 వేల నుండి లక్షరూపాయలు అధనంగా ఇచ్చినదాన్ని లేకుండా చేశారని దుయ్యబట్టారు. ఇప్పుడు ఏ పేదవాడు ఇళ్లు లేదని అనకూడదని సిఎం చంద్రబాబు చెప్పారని.. ఆదిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు. జర్నలిస్టులు రాష్ట్ర అభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని, వార్తలను ప్రజలకు చేరవేస్తున్నారని, వారికి ఇళ్ల స్థలాలే కాకుండా ఏ విధంగా మేలు చేయాలి అనేది ఆలోచించి రావాలని సిఎం చంద్రబాబు రివ్యూలో చెప్పారని మంత్రి కొలుసు పార్థ సారధి అన్నారు. ఎన్నికల్లో చెప్పిన హమీలు అన్ని నెరవేర్చుతున్నామని, 2029 కల్లా రాష్ట్ర జిడిపి, ప్రతి పౌరుడి తలసరి ఆదాయం పెంచడానికి కృత నిశ్చయంతో ఉన్నామని, ఎన్నికల హమిలు అన్ని నెరవేర్చడంలో ముందుకు వెళతామని మంత్రి కొలుసు పార్థ సారధి స్పష్టం చేశారు. వంద రోజుల పాలనలో ఇబ్బందులున్నా అనేక సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సత్తా చాటేలా ఒకే రోజులో 60 లక్షలకు పైగా పింఛన్లు పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుదే అని తెలిపారు. గత ప్రభుత్వం అన్నింటిపైనా రంగులు, బొమ్మలు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల సొమ్మును జాగ్రత్తగా కాపాడుతుందని తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

విజయవాడ,అక్టోబర్ 11 దసరా నవరాత్రులు శనివారంతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో చివరి రోజు నిర్వహించే దుర్గమ్మ వారి హంస వాహనం సేవను ప్రభుత్వం రద్దు చేసింది. అమ్మవారి జలవిహారం రద్దు కావడంతో అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. కృష్ణా నదిలో నీటి ప్రవాహ స్థాయి అధికంగా ఉంది. అలాగే ఎగువ ప్రాంతం నుంచి దాదాపు 40 క్యూసెకుల వరద నీరు నదిలో ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో అమ్మ వారి జల విహారాన్ని రద్దు చేసినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. దాంతో దసరా చివరి రోజు దుర్గా ఘాట్‌లోని గంగా సమేత శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో పూజా కైంకర్యాలను దేవస్థానం అధికారులు నిర్వహించనున్నారు. అందుకోసం దేవాదాయ శాఖతోపాటు నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా పనులు చేపట్టారు. ప్రతి ఏడాది దసరా చివరి రోజు... కృష్ణానదిలో అమ్మవారు జల విహారం చేస్తారు. న్నుల పండువగా జరిగే ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అమ్మ వారి భక్తులు భారీగా విజయవాడ చేరుకునేవారు. అయితే కృష్ణా నదిలో నీటి ప్రవాహం కారణంగా ఈ ఏడాది అమ్మ వారి జలవిహారాన్ని నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదీకాక ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరద కారణంగా విజయవాడకు వరద నీరు పోటెత్తింది. దీంతో విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకుపోయాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. అందులోభాగంగా సహాయక చర్యలు చేపట్టింది. దీంతో కొద్ది రోజుల్లోనే విజయవాడకు వరద ముంపు నుంచి ఉపశమనం లభించినట్లు అయింది. వరద కారణంగా విజయవాడ నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించండి

**ఆర్టిఐ(ఎస్ హెచ్ వి ఎస్) నియోజకవర్గ కమిటీ**

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని దౌల్తాబాద్ మండల స్థానిక ఎంపీడీవో ,ఎమ్మార్వో ,పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, పిఎసిఎస్ కార్యాలయాలలో కొడంగల్ నియోజకవర్గ కమిటీ సభ్యులు వినతి పత్రాలు అందజేశారు . ఈ సందర్భంగా నియోజకవర్గ ఆర్.టి.ఐ, ( ఎస్ హెచ్ పి ఎస్ )అధ్యక్షుడు టి భీంశప్పా మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12న అమల్లోకి వచ్చిందని కానీ ప్రజల్లో చట్టంపై ఎలాంటి అవగాహన లేకపోవడంతో సరైన సమాచారం పొందలేకపోతున్నారని అన్నారు. కావున అక్టోబర్ 14 నుంచి 19 వరకు వారోత్సవాలు జరుపాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా సమాచార చట్టంపై ప్రతి పౌరుడికి అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని అన్నారు. అవగాహన కార్యక్రమం నిర్వహించే స్థలం సమయం తేదీ నిర్ణయించి చెబితే ఎస్ హెచ్ వి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాడ కృష్ణారెడ్డి ని అవగాహన కార్యక్రమానికి ఆహ్వానించడం ద్వారా అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ మెంబర్స్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గం అధ్యక్షుడు టి.బింషప్ప, సెక్రెటరీ పల్లె







వీరేష్ ట్రెజరీ ఆఫీజ్ ఖాన్, పబ్లిసిటీ సెక్రెటరీ ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ నర్సింహులు, దౌల్తాబాద్ మండల సెక్రెటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు బ్రిటిషర్ల ప్రోత్సాహం

### ఆయుధంగా వాడుకున్న రాబర్ట్ క్లైవ్



కోల్‌కతా,అక్టోబర్11 రాబర్ట్ క్లైవ్ సారథ్యంలోని ఈస్టిండియా కంపెనీ సేన 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో బెంగాల్ నవాబు సిరాజు ద్దౌలాను ఓడించి బెంగాల్‌పై పట్టు సంపా దించింది. భారత్‌లో తొలి విజయానికి ప్రతీకగా దుర్గామాతకు పూజచేసి విజయో త్సవం జరుపుకున్న ఈ ఉత్సవాలు క్రమంగా జాతీయో ద్యమానికి ఊతమ య్యాయి. అంత కుముందు ఇళ్లకే పరిమితమైన ఈ దసరా నవరాత్రులు క్రమంగా సామాజిక రూపం దాల్చటం కీలక పరిణామం. ఈస్టిండియా రాకతో బెంగాల్‌లో కీలకభూమిక పోషించిన జమీందార్లు, సంపన్నులు తమ ఆధిపత్యాన్ని, ప్రభుత్వంలో పట్టును, దర్పాన్ని చాటడానికి ఈ ఉత్సవాలను వేదికలుగా చేసుకున్నారు. తమ అధికారానికి కూడా ఈ ఉత్సవాలు దోహదం చేస్తుండటంతో ఈస్టిండియా కంపెనీ అధికా రులూ ప్రోత్సహించారు. గవర్నర్ జనరల్ లార్డ్ వెల్లీ కాళీమాతకు గౌరవ ప్రదంగా తొమ్మిది తుపాకుల శాల్యూట్‌ను ప్రవేశపెట్టారు. అలా జమీందార్ల పర్యవేక్షణలో సాగిన దుర్గాపూజ జాతీయోద్యమం ప్రభావంతో సామాన్య ప్రజల ఉద్యమంగా మారింది. 1919లో జమీందార్లకు సంబంధం లేకుండా సామాన్య ప్రజానీకం దుర్గాపూజ నిర్వహించింది. దీన్ని బరోయారి (12 మందితో చేసిన) పూజ అంటారు. బాగ్‌బజార్‌లో సర్వజనపూజ మొదలైంది. వీటిలో క్రమంగా జాతీయోద్యమ నాయకులు, విప్లవనాయకులు కూడా ప్రవేశించారు. 1930లో కోల్‌కతా మేయర్‌గా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ సర్వజన పూజను ముందుండి నడిపించారు. జాతీయోద్యమ ప్రచారానికి, స్వదేశీ వస్తువుల ప్రోత్సాహానికి ఈ ఉత్సవాలు వేదికగా మారాయి.

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### మహా రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి

తిరుమల,అక్టోబర్11: శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందానామస్మరణతో వీధులు మారుమ్రోగుతున్నాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు.మరోవైపు తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటలకుపైగా సమయం పడుతోంది. శ్రీవారి దర్శనం కోసం 26 కంపార్ట్‌మెంట్లలో వేచివున్నారు భక్తులు. గురువారం 60వేల775 మంది శ్రీవారిని దర్శించుకోగా..రూ.3 కోట్లకుపైగా హుండీ ఆదాయం వచ్చింది.

## బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

నిర్మల్,అక్టోబర్11 ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. ఏటా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నక్షత్రం నవరాత్రుల్లో రావడం విశేషం. ఇందు కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ చిన్నారులకు పెద్ద సంఖ్యలో అక్షరశ్రీకారాలు జరిపించుకున్నారు. ఇకపోతే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలతో మండపాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలు చేస్తారు.

## 13నఅలయ్ బలయ్ కార్యక్రమం

### ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వేదికగా కార్యక్రమం

హైదరాబాద్,అక్టోబర్11 దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 11న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఇంతకాలం నిర్వహిస్తూవచ్చారు. ఇప్పుడు ఆయన కూతురు విజయలక్ష్మి ఆ బాధ్యతలు తీసుకున్నారు.

# హైదరాబాద్ నగరంలో దారుణం

## ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అమ్మవారి విగ్రహం ధ్వంసం- దర్యాప్తు చేపట్టిన నగర పోలీసులు





హైదరాబాద్,అక్టోబర్11:హైదరాబాద్ నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో దారుణం చోటు చేసుకుంది. దేవి నవరాత్రుల సందర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని గత అర్ధరాత్రి దుండగులు ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని శుక్రవారం ఉదయం స్థానికులు గుర్తించి.. నిర్వాహకులకు సమాచారం అందించారు. దీంతో అమ్మవారి భక్తులతోపాటు పలు హిందు సంఘాల నేతలు.. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బేగంబజార్ పోలీసులు నాంపల్లి గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్‌తోపాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోకి ప్రవేశించిన దుండగులు తొలుత విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఆ తర్వాత ఆ ప్రదేశంలోని సీసీ కెమెరాలను పగలకొట్టారు. అనంతరం అమ్మవారి విగ్రహం చేతిని విరగొట్టారు. అంతేకాకుండా అమ్మవారి విగ్రహం వద్దనున్న పూజా సామాగ్రిని సైతం చెల్లాచెదురుగా పడేశారు. అమ్మవారి విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లను సైతం దుండగులు తొలగించారు.ప్రతి ఏడాది ఎక్కడో అక్కడ హిందు దేవతల విగ్రహాలు ధ్వంసం చేస్తున్నారని ఈ సందర్భంగా భక్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మనం హిందూదేశంలో ఉన్నామా? లేకుంటే ఇస్లామిక్ దేశంలో ఉన్నామా? అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విగ్రహంపై దాడి చేసిన దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని పలు హిందు సంఘాలు నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇంకోవైపు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి ఏడాది ఎగ్జిబిషన్ సొసైటీ, సిబ్బంది ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారు. అందులోభాగంగా ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే గురువారం రాత్రి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో దాండియా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అయ్యే వరకు పోలీసులు అక్కడే విధులు నిర్వహి ంచారని ఉన్నతాధికారులు తెలిపారు. అమ్మవారి విగ్రహం ధ్వంసం ఘటన అర్ధరాత్రి లేకుంటే... శుక్రవారం తెల్లవారుజామున జరిగి ఉండవచ్చని పోలీస్ ఉన్నతాధికారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల పుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# సొంతూళ్లకు నగర ప్రజల ప్రయాణం

- రద్దీగా మారిన రహదారులు
- ఖాళీ అవుతున్న రాజధాని నగరం
- దొంగల కదలికలపై పోలీసుల దృష్టి

హైదరాబాద్,అక్టోబర్11 రాష్ట్రంలో అతిపెద్ద పండుగ అయిన దసరాకు ప్రజలు సొంతూళ్లకు వెళ్తున్నారు. పండుగకు బంధువులు, స్నేహితులను కలుసుకోవ డానికి అవకాశం ఉండటంతో కుటుంబంతో కలిసి ఇంటిబాట పట్టారు. ఆర్టీసీ బస్సులు, సొంత, ప్రైవేటు వాహనాల్లో పట్నం వాసులు పల్లెబాట పట్టడంతో హైదరాబాద్ ఖాళీ అవుతున్నది. దసరా పండగ వేళ.. భాగ్యనగరం నిర్మానుష్యంగా మారింది. పండగ కోసం నగర ప్రజలు స్వస్థలాలకు వెళ్లారు. దీంతో నగరంలోని రహదారులన్నీ బోసిపోయాయి. అలాగే నగరంలోని ఆర్టీసీ బస్సులు సైతం ప్రయాణికులు లేకుండా ఖాళీగా తిరుగుతున్నాయి. దసరా పండగ నేపథ్యంలో వరుసగా సెలవులు రావడంతోపాటు నగర జీవులు.. వారి వారి స్వస్థలాలకు పయనమ య్యారు. మరోవైపు నవరాత్రుల్లో ప్రధాన పండగలు దుర్గాష్టమి, నవమి, దశమిలు గురువారం నుంచి ప్రారంభమవుతున్నాయి. దీంతో బుధవారమే హైదారబాద్ నుంచి తెలుగు రాష్టాల్లోని వివిధ ప్రాంతాలకు ప్రజలు పయనమయ్యారు. దాంతో రైళ్లు, బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఇక హైదారబాద్ నగరం నుంచి వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతుంది. అలాగే దక్షిణ మధ్య రైల్వే సైతం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. దీంతో రాజధాని నుంచి జిల్లాలకు వెళ్లే రోడ్లన్నీ రద్దీగా మారాయి. ఈ క్రమంలో యాదాద్రి జిల్లా చౌటుప్పల్ సమీపంలో ఉన్న పంతంగి టోల్ ప్లాజావద్ద వాహనాలు క్యూకట్టాయి. పండుగ వాహనాలతో హైదారబాద్-విజయవాడ జాతీయ రహదారి కిక్కిరిసి పోయింది. అదేవిధంగా హైదరాబాద్-వరంగల్ రహదారిపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. కాగా, ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ, దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక సర్వీసులను నడిపిస్తున్నాయి. రద్దీకి అనుగుణంగా సర్వీసులను పెంచేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. తేక బస్సుల్లో సుమారు మూడు లక్షలకు పైగా ప్రయాణికులు తమ స్వస్థలాలకు క్షేమంగా చేరుకున్నట్లు ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. రద్దీకి అనుగుణంగా సర్వీసులు నడిపిస్తున్నామంటున్న యంత్రాంగం, 13, 14 తేదీల్లో తిరుగు ప్రయాణానికి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడిపించనున్నారు. అయితే మరిన్ని అదనపు సర్వీసులు నడపాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు. పిల్లాపాపలతో ఊరెళ్లాలంటే గంటల కొద్దీ రోడ్లపై నిరీక్షించాల్సి వస్తున్నదని వాపోతున్నారు. ఇంకోవైపు విజయవాడ, బెంగళూరు, వరంగల్ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద బస్సులు, ప్రైవేట్ వాహనాలు భారీగా బారులు తీరాయి. మరోవైపు రైళ్లలో, ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్లు లేకపోవడంతో ప్రయాణికులు.. ప్రైవేట్ బస్ సర్వీసులను ఆశ్రయిస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ బస్ సర్వీస్ ఆపరేటర్లు టికెట్ రేట్లను భారీగా పెంచేశారు. దీంతో తప్పని సరి పరిస్థితుల్లో ప్రయాణికులు.. ప్రైవేట్ బస్సును ఆశ్రయిస్తున్నారు. మరోపైపు దసరా నేపథ్యంలో అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ఇవి ఈ నెల 14వ తేదీతో ముగియ నున్నాయి. దాంతో నగరాన్ని విడిచి వెళ్లిన వారంతా మంగళ, బుధవారాల్లో మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం కానున్నారు.

## ఉమ్మడి జిల్లాలో సన్నాల సాగు

### ధాన్యం సేకరణపై అధికారుల కసరత్తు

నిజామాబాద్,అక్టోబర్11 ఉమ్మడి జిల్లాలో ధాన్యం సేకరణకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. సన్న రకాలు సాగు చేసిన రైతులకు మద్దతు ధరపై క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించిన నేపథ్యంలో సన్నరకాలు, దొడ్డు ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికా రులు చర్యలు తీసుకుంటున్నారు. సన్న రకాలను గుర్తించేందుకు ఈ సీజన్‌లో సాంకేతికతను వినియోగించు కోను న్నారు. అయితే వరి ధాన్యం సేకరణలో సన్నధాన్యం నిర్ధారణెళి సమస్యగా ఉంది. నిబంధనల మేరకు బియ్యం గింజ పొడవు 6 మిల్లిమీటర్ల కన్నా తక్కువగా ఉండాలి. వెడల్పు 2 మి.మీలకు మించకుండా, పొడవు, వెడల్పు నిష్పత్తి, 2.5 కన్నా ఎక్కువ ఉండే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. నాణ్యత పరీక్ష కోసం పొట్టు తీసిన గింజలను తేమ శాతం 17 శాతం కన్నా తక్కువ ఉన్న పరిస్థితుల్లోనే నిర్ధారించాలి. ఇప్పటి వరకు కేంద్రం ఏ, బీ రకాలంటూ మద్దతు ధరలను ప్రకటించింది. సన్న రకాలను ప్రభుత్వం సేకరించేది కాదు. మార్కెట్లో ధర తక్కువగా ఉంటే దొడ్డ రకాల మాదిరిగానే సన్న రకాలను రైతులు విక్రయించుకునే పరిస్థితి ఉండేది. ఈ సీజన్‌లో తొలిసారి సన్నరకాలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుండటంతో ఏర్పాట్లపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇందులో సన్న రకాల సాగు ఎక్కువగా ఉండటంతో ధాన్యం సేకరణకు అవసరమయ్యే కేంద్రాల ఏర్పాటులో అధికారులు నిమగ్నమయ్యారు. సన్న రకా లకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు ప్రకటిం చడంతో వాటి సేకరణలో అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. నాణ్యతతో పాటు సన్నరకాలను సాగు చేసే రైతుల నుంచి ధాన్యం గుర్తిం చేందుకు సాంకేతికతను పాటించను న్నారు. ప్రభుత్వం 33 రకాల వరి ధాన్యా లను సన్నాలుగా గుర్తించింది. జిల్లాల వారీగా అక్కడి నేల, వాతావరణం, సాగు నీటి సౌకర్యం తదితర కారణాల ఆర్ఎన్ఆర్ రకాలు సాగు చేస్తున్నారు. వీటిని గుర్తించేందుకు ఈ సీజన్‌లో గ్రెయిన్ కాలిపర్ (డయల్ మైక్రోమీటర్) ను ఉపయోగించనున్నారు. కేంద్రానికి రెండు పరికరాల చొప్పున ఇవ్వనున్నారు. ఈ యంత్రంతో గింజ పొడవు, వెడల్పు కొలుస్తారు. నిర్దేశిత ప్రమాణాల మేరకు ఉంటేనే కొనుగోలు చేస్తారు. ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నా..

## ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



విజయవాడ,అక్టోబర్11ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ఎనిమిదో రోజైన ఆశ్వీయుజ శుద్ధ నవమి రోజున దుర్గమ్మ మహిషాసురమర్ధినీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అష్టభుజాలతో దుష్టుడైన మహిషాసురుడిని సంహరించింది ఈ రూపంలోనే. నవదుర్గల్లో అత్యుగ్రరూపమని పండితులు చెప్పారు. జగన్మాత లేతరంగు దుస్తుల్లో సింహ వాహనాన్ని అధిష్టించి, ఆయుధాలను ధరించి మహాశక్తిగా భక్తులను అనుగ్రహిస్తుంది. దేవీ నవరాత్రుల్లో ఆశ్వయుజ శుద్ధనవమి తిథిని మహర్నవమిగా పిలుస్తుంటారు.

ఎనిమిది రోజుల యుద్ధం అనంతరం దుర్గమ్మ నవమి రోజున మహిషా సురుడిని సంహకరించి.. లోకాలకు ఆనందాన్ని చేకూర్చింది. అమ్మవారి అవతారాలన్నింటిలోనూ దుష్టశిక్షణ చేసినా మహిషాసురమిర్ధిని అత్యంత ఉగ్రంగా ఉంటుంది. దేవతలు చేసిన చిద్యాగకుండం నుంచి వెలుగు ముద్దగా ఆవిర్భవించి..

సకల దేవతల అంశలను గ్రహించి, వారిచ్చిన ఆయుధాలతో దున్నపోతు మనస్తత్వం మూర్తీభవించిన మహిషా సుడిని సంహరించింది. సింహవాహనంపై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకుశం, త్రిశూలం తదితర ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదు భక్తుల నమ్మకం. మహిషాసురమర్ధిని అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు బారులు తీరారు.

## సంపాదకీయం

# పండగల్లో దసరాకు విశిష్ట స్థానం !

దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం రివాజు. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి.హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపుకుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగానే శుభ ముహోర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశంలో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మదేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లిపోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, 'మహిషాసురా.., ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా..పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషాసురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక.,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు.. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు.

# వైభవంగా ముగిసిన బతుకమ్మ వేడుకలు

- జిల్లాలో ఉత్సాహంగా సాగిన పూలపండగ
- ఆడిపాడిన ఆడపడచులు..యువత కేరింతలు
- వచ్చే యేడాది రావాలంటూ వేడుకోలు








హైదరాబాద్,అక్టోబర్11: తొమ్మది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ ఆడపడచులు వీడ్కోలు పలికారు. గురువారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. ముప్పై మూడు జిల్లాల తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురం లో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు.

# ఆయుధ పూజకు ప్రాధాన్యం

## వాహన పూజలకూ ప్రత్యేకత





హైదరాబాద్,అక్టోబర్11 దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్థం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్థం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్ర్యం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ధి కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు.

విజయదశమి: దసరా నవరాత్రులలో చివరి రోజు విజయ దశమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ దశమికి శ్రవణా నక్షత్రంతో కలిస్తే విజయా అనే సంకేతం అని అర్థం. అందుకనే దీనికి 'విజయదశమి అనే పేరు వచ్చింది. ఇలా నవరాత్రులు భక్తీ శ్రద్ధలతో అమ్మవారిని పూజించి అమ్మ దయకు పాత్రులవుతారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే భావిస్తారు అమ్మవారు భక్తులు .

# ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు

## దసరా శరన్నవరాత్రుల ప్రత్యేకతే వేరు



విజయవాడ,అక్టోబర్11 అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింపజేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పుల రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరదాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరధృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, క్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాల న్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి.శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
శనివారం 12-10-2024

# ప్రతి రోజూ గరుడ సేవగా భావించాలి

## అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులకు సేవలు అందించాలి

## - అధికారులకు దిశా నిర్దేశం చేసిన టీటీడీ ఈవో



తిరుమల,( ప్రతి రోజూ గరుడ సేవగా భావించాలన్నారు టీటీడి ఈఓ. అత్యంత భక్తి శ్రద్ధలతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు టీటీడీ ఈవో జె శ్యామలరావు. తిరుమలలోని బ్రహ్మోత్సవం సెల్ లో శుక్రవారం ఉదయం అక్టోబరు 12 న జరగనున్న చక్రస్నానం ఏర్పాట్లపై ఈవో, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఏర్పాట్లపై చర్చించారు. చివరి రోజు కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఉద్యోగులను ఈఓ కోరారు. పుష్కరిణి లోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, పురుషులు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత మెరుగ్గా ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు.

శనివారం చక్రస్నానం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుణ్యస్నానాలు ఆచరించాలన్నారు. ఆరోగ్య (పారిశుద్ధ్యం), వైద్య, విజిలెన్స్ విభాగాలు మరింత చురుగ్గా పనిచేయాలన్నారు. ఆ మేరకు ఆయన సంబంధిత అధికారులను కోరారు. పుష్కరిణి సామర్థ్యం చాలా తక్కువగా ఉన్నందున క్రౌడ్ మేనేజ్‌మెంట్ లో పోలీసులతో సమన్వయం చేసుకొని పని చేయాలని సివిఎస్ఓ ను ఈవో ఆదేశించారు. అనంతరం అదనపు ఈవో మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విభాగం ఇప్పటికే పుష్కరిణి, పరిసర ప్రాంతాలలో సమాచార బోర్డులు ఏర్పాటు చేసిందన్నారు. పుష్కరిణి లోపల స్థలం పరిమితంగా ఉండడంతో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సిబ్బంది మరింత జాగ్రత్తగా విధులను నిర్వహించాలని సూచించారు. పుష్కరిణిలో ప్రతి 20 మీటర్ల దూరానికి ఒక ఈతగాడిని, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బందితో పాటు 40 లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేసినట్లు సివిఎస్వో శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈఓ లు గౌతమి, వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్ పై దాడులు

## జంగారెడ్డిగూడెం ఎస్సై జబ్బీర్ దూకుడు




జంగారెడ్డిగూడెం,జంగారెడ్డిగూడెంలో ఎస్సై జబ్బీర్ దూకుడు మీదున్నారు. ఆయనకు రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాజు తో కలిసి జంగారెడ్డిగూడెం పట్టణం పాత బస్ స్టాండ్ ఏరియా పై కన్నేశారు. మన్యం దుర్గారావు అనే అతని ఇంటి వద్ద మద్యం అమ్ముతున్నాడనే సమాచారం మీద తనిఖీలు నిర్వహించారు. అతని వద్ద 79 క్వార్టర్ మద్యం బాటిల్స్ గుర్తించారు. మద్యం బాటిల్స్ వివరాలు చూస్తే పాత అడ్మిరల్ 28, క్లాసిక్ బ్లూ 42,
మాన్షన్ హౌస్ 7,రాయల్ స్టాగ్ 2 చొప్పున మద్యం సీసాల్ని స్వాధీనం చేసుకున్నారు. దుర్గారావు పై కేసు నమోదు చేసినట్టు జంగారెడ్డిగూడెం ఎస్సై జబ్బీర్ తెలియ చేశారు.

# దసరా శుభాకాంక్షలు తెలిపిన హౌసింగ్ మంత్రి కొలుసు పార్థసారధి



ఏలూరు
జిల్లా ప్రజలకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి మరియు దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి అని ఆయన పేర్కొన్నారు .దసరా పండుగ జిల్లా ప్రజలందరికీ మేలు చేయాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని ఆయన

# ఒంటరి ఇల్లే టార్గెట్ ..!

## నేరాలకు పాల్పడుతున్న నిందితులు అరెస్టు

## రోబరీ, చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించిన కాశీబుగ్గ, సోంపేట పోలీసులు

## 11 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం, నలుగురు అరెస్టు

## అనుమానం, అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం,: శ్రీకాకుళం జిల్లా పోలీసుకు సంబంధించి కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో రోబరీ , చైన్ స్నాచింగ్ అను రెండు కేసులు ,సోంపేట పోలీస్ స్టేషన్ చైన్ స్నాచింగ్ ఒక కేసులకు సంబంధించిన నలుగురు ముద్దాయిలు అరెస్టు చేయడం జరిగిందని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడుతూ, కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు సంబంధించి రెండు కేసులలో సుమారు 7 లక్షల 70 వేలు రూపాయల విలువగల 11 తులాల బంగారు ఆభరణాలు కేసు ప్రాపర్టీని రికవరీ చేయడం జరిగిందని,అదేవిధంగా సోంపేట పోలీస్ స్టేషన్ కు సంబంధించి ఒక కేసులో 4 1/2 తులాల బంగారు ఆభరణాలు ఒడిషా రాష్ట్రం బరంపుర్ లోగల మనప్పరం ఫైనాన్స్ లిమిటెడ్ లో తాకట్టు ఉన్న కేసు సొత్తు రికవరీ నిమిత్తం వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నిందితులు సింగల్ గా ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ %ూ% 1 ముద్దాయి కిరణ్ కుమార్ తండ్రి రాజగోపాల్ ముందుగా ఆ ప్రాంతంలో రెక్కీ చేసి ఎవరూ లేని ఒక్కరు ఉంటున్న వృద్ధులు ఇల్లును ముందు రోజు గమ నించి మరుసటి రోజు %ూ% 1 కిరణ్ %ూ% 2 ఉమామహేశ్వర లతో కలిసి ఎంచుకున్న ఇంట్లోకి ఎవరో ఒకరు మాత్రమే ఇల్లు అద్దెకు ఉన్నావని అడిగి ఏదో నెపంతో ఇంట్లో ప్రవేశించి సదురు మహిళలను బెదిరించి బంగారు ఆభర ణాలు దొంగలించడం చేస్తుంటారు. %ూ% 2 ముద్దాయి ఉమా మహేశ్వరరావు మెలియపుట్టి పోలీస్ స్టేషన్లో పాత నేరస్తుడు అని, అదేవిధంగా వీరికి ఒక మహిళ కూడా నేరాలకు సహకరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

జిల్లా ఎస్పీ ప్రజలకు సూచన:
జిల్లా ప్రజలు అనుమానం ఉన్న, అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని కొత్త వ్యక్తులు తారాసిపడితే అట్టువారి సమాచారాన్ని సంబంధిత పోలీసు అధికారులకు తెలపాలని సూచించారు. మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు నివాస గృహాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా నేరాలు అరికట్టువచ్చని తెలిపారు.

మూడు కేసులు బ్రీఫ్ ఫ్యాక్ట్:
1) తే 16.9.2024 ది న శివాజీనగర్, పలాసలో %ూ%-3 (బసవ రాజు గోపాల్) ముందుగా రెక్కీ చేయగా, %ూ%-1( బసవ కిరణ్ కుమార్ ఒంటరిగా ఇంట్లో వున్న ఒక మహిళను, రూమ్ అద్దెకు కావాలని, తరువాత త్రాగడానికి నీరు కావాలని అడిగి, మాస్క్ వేసుకొని ఇంట్లోకి వెళ్ళి, బెదిరించి



బంగారం పుస్తులత్రాడు-2 1/2 తులాలు, లాకెట్తోవున్న చైన్-1 తులం లను మెడలో నుంచి తీసి, కొంత దూరం లో వున్న %ూ%-2, (బండూరు ఉమా మహేశ్వ రావు) %ూ%-3 (బసవ రాజు గోపాల్) లతో కలిసి మోటార్సైకిల్ పై పారిపోయారు. దొంగిలించిన వస్తువులను తే 17.9.2024 దిన%ూ-2 , ూ-4 వీఙ్ప్తశీ వీఱఅఱ ఖీఱఅఖఅఎఱవతీం ూఱఎఙవ, ూూ= వీవూ ఎశీశ్రీశీఅఎ, ఎఱయిఖఎప్త్ఖుజూఖ్ఖుఎ% లో తనఖా పెట్టిన రూ.2,10,000 డబ్బులు లోను తీసుకొని, అందులో రూ.20,000 %ూ%-4 (మర్రివలస సంధ్య) ఉంచుకొని మిగతా డబ్బులు %ూ%-1 కి ఇచ్చింది.

2) తే 5.10.2024 దినాడు కొత్తవీధి, పలాసలో %ూ%-3 ముందుగా రెక్కీ చేయగా, %ూ%-1 ఒంటరిగా ఇంట్లో వున్న ఒక మహిళను, తిరుమల అనే పేరు గల వ్యక్తి వున్నారా అని అడిగి, తలుపు తీసిన వెంటనే ఆమెపై దాడి చేసి, కత్తితో బెదిరించగా, ఇంతలో ఇంకొక మహిళా కుర్చీతో కొట్టగా, మొదటి మహిళ మెడలో ఉన్న 2 పీకల బంగారు పుస్తుల త్రాడు - 5 తులాలు, నల్ల పూసల త్రాడు - 4 తులాలు, బంగారం చైన్ -1లను దొంగిలించుకు పోయి కొంత దూరం లో వున్న %ూ-2, ూ%-3 లతో కలిసి మోటార్ సైకెల్ పై పారిపోయారు. తరువాత ఈ దొంగిలించిన బంగారం విశాఖపట్నం తీసుకు వెళ్ళి అక్కడ %ూ%-4 కి అప్పగించడానికి వెళుతుండగా, తే 10.10.2024 దిన స కాశీబుగ్గ పోలీస్ లకు ముగ్గురు ముద్దాయిలు దొరికిపోయారు.

3) తే25.9.2024 దినమహాదేవుపురం, సోంపేటలో %ూ%-3 ముందుగా రెక్కీ చేయగా, %ూ%-1 ఒంటరిగా ఇంట్లో వున్న మహిళను, నీరు కావాలని అడిగి, ముఖానికి మాస్క్ వేసుకొని, తనతో పాటు ఇంట్లోకి ప్రవేశించి, బెదిరించి ఆమె మెడలో నుండి ఒక నల్ల పూసల త్రాడు - 1 3/4 తులాలు, బంగారు పుస్తుల త్రాడు- 1 1/4 తులాలు ను తెంపి, తరువాత %ూ%-1 మరియు %ూ%-3 లతో కలిసి పారిపోయారు. ఈ బంగారాన్ని అదే రోజు %ూ%-2 పేరు మీద బర్హాంపూర్ లో మనప్పురం లో రూ. 1,24,000 లకు తనక పెట్టి, వచ్చిన డబ్బులను అందరూ సమానంగా పంచుకున్నారు.

కేసుల పూర్వాపరాలు:

ముద్దాయి %ూ%-1 ఆర్మీ లోటెక్నికల్ విభాగంలో సోల్జర్ గా పనిచేసి, 2023 లో ఉద్యోగం మాని వేశాడు. %ూ%-1 తన జాబ్ లో ఉన్నప్పటి నుండే ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్ ఆడేవాడు. ఈ క్రమం లో 25 - 30 లక్షల వరకు తన డబ్బులును పోగొట్టుకున్నాడు. చేసిన అప్పులు అక్రమ మార్గంలో తీర్చేసేయాలని, తన బాల్య మిత్రుడు, తన గ్రామానికి చెందిన %ూ%-2 తో కలిసి పథకం వేశాడు. %ూ%- 2 కూడా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడి ఎక్కువ మొత్తం లో డబ్బులు పోగుట్టుకున్నాడు. %ూ-3 (ూ%-1 తండ్రి) కూడా వారి యొక్క పథకానికి సహకరించాడు. పథకం లో భాగంగా ముందుగా %ూ%-3 ఒంటరిగా ఉన్న ఇళ్ళల్లో, బంగారం ఎక్కువుగా ధరించే ఒంటరిగా ఉన్న మహిళల గురించి బొగట్ట చేసి, ముందు రోజు రెక్కీ చేసి, అదే రోజు %ూ%-1 అండ్ %ూ%-2 లకు ఆ ఇంటిని చూపిస్తాడు. తరువాత రోజు, ముగ్గురూ కలిసి సదరు ప్రాంతానికి వెళ్ళి, ఎంచుకున్న ఇంటిలోకి ఎవరో ఒకరు మాత్రమే, ఇల్లు అద్దెకు ఉన్నవా అని గాని, ఏదో ఒక పేరు పెట్టి ఆ పేరు గల వ్యక్తి ఇంటిలో వున్నారా.. అని గాని అడిగి, ఆ ఒంటరిగా ఉన్న మహిళ తలుపు తీసిన వెంటనే తన పై దాడి చేసి, అరిస్తే చంపేస్తామని కత్తి చూపించి బెదిరించి, బలవంతంగా తన మెడలో వున్న బంగారు ఆభరణాలను త్రెంచి గాని లేదా తొలగించి గాని అక్కడినుండి వెళ్ళిపోయి, ఆ ఏరియా లోనే వున్న మిగతా ఇద్దరూ కలిసి మోటర్ సైకిల్ పై వెళ్లిపోతారు.

ప్రతిభకు ప్రశంస:
శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి వారి ఉత్తర్వులు మేరకు, అడిషనల్. ఎస్పీ (క్రైమ్స్), పి. శ్రీనివాసరావు వారి ఆధ్వర్యంలో, కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ సిఐ డి. మోహన్ రావు, సోంపేట సర్కిల్ సిఐ బి మంగరాజు, సబ్ ఇన్స్పెక్టర్ బి హైమావతి, హెడ్ కానిస్టేబుల్ గవరయ్య, పోలీస్ షణ్ముఖరావు, కుర్మరావు, ప్రసాద్, ఉషాకిరణ్, ప్రదీప్, కిరణ్ కుమార్, కామేష్, ఈశ్వరరావు కేసులను ఛేదించి ముద్దాయిలను పట్టుకోవడంలో క్రియాశీలంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

# బాలికలకు భరోసానిద్దాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం




విజయనగరంవిశ్వ విజేత):బాలికలకు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా భరోసానివ్వాలన్నారు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్. ఈ మేరకు ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో, అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి జంక్షన్ నుంచి పోలీస్ బేరెక్స్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద మానవహారాన్ని నిర్వహించి, బాలికల సంరక్షణకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ.. బాలికలకు అన్ని విధాలా అండగా నిలుస్తామని చెప్పారు. వారికి మంచి భవిష్యత్తును కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం తరపున వారికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆడపిల్లల భద్రత... అందరి బాధ్యత:
రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ.. బాలికల సంరక్షణ సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. వారిపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రతీఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలికలకు రక్షణ కల్పించడంతోపాటు వారికి చక్కని చదువు, ఆరోగ్యం అందించాలని, వారి సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షురాలు హిమబిందు, ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి, సిడిపిఓలు, డిసిపియు, ఒన్ స్టాప్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిగ్రాలో నీ నటన అమోఘం





**నువ్వు కేక..అలియాకు రష్మిక కితాబు**

బాలీవుడ్ నటి అలియాభట్ పై నటి రష్మిక ప్రశంసల వర్షం కురిపించారు. యాక్టింగ్‌లో అలియా టాలెంట్, కథల ఎంపికను ఆమె మెచ్చుకున్నారు. విభిన్నమైన కథలను తరచూ ప్రేక్షకులకు అందిస్తున్నందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు తాజాగా ఇన్‌స్టా స్టోరీస్ వేదికగా పోస్ట్ పెట్టారు. అలియా భట్, వేదాంగ్ నటించిన 'జిగ్రా' చూశా. సినిమా అద్భుతంగా ఉంది. నటీనటులు, చిత్రబృందాన్ని గట్టిగా హత్తుకుని మెచ్చుకోకుండా ఉండలేకపోయా. అలియా.. నువ్వు మాకు దొరకడం ఓ వరం. నీ టాలెంట్‌ని చూసే అవకాశం మాకు ఇచ్చినందుకు థాంక్యూ. వేదాంగ్ నువ్వు మరెన్నో చిత్రాలు నటిస్తే చూడాలనుకుంటున్నా. రాహుల్.. నువ్వు నన్నెంతో సర్‌ప్రైజ్ చేశావు. నీకు, 'జిగ్రా'లో నువ్వు పోషించిన మత్తు పాత్రకు చాలా వ్యత్యాసం ఉంది. వాసన్ బాలా.. మేకింగ్ చాలా బాగుంది. ఇంకెన్నో విషయాలు చెప్పాలని ఉంది. చిత్రబృందం మొత్తానికి నా అభినందనలు అని రష్మిక రాసుకొచ్చారు. బాలీవుడ్ నటీనటులు అలియాభట్ , వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'జిగ్రా' యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకున్న ఈ చిత్రానికి వాసన్ బాలా దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ నిర్మాత. తమ్ముడు కోసం అక్క చేసే పోరాటం నేపథ్యంలో ఇది సిద్ధమైంది. శుక్రవారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది.

# దేవర-2 మరికొందరు బాలీవుడ్ స్టార్స్




ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'ఇటీవల విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీని సీక్వెల్‌కు సంబంధించిన అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'దేవర2' గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సీక్వెల్‌లో మరికొందరు బాలీవుడ్ స్టార్స్ ఉండే అవకాశం ఉందన్నారు. ఇది జరుగుతుందో, లేదో నాకు తెలియదు కానీ.. 'దేవర2'లో రణ్‌వీర్ సింగ్, రణ్‌బీర్ కపూర్ ఉంటే బాగుంటుంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. ఇది జరుగుతుందో, లేదో తెలియకుండా నేను ఎక్కువ వివరాలు పంచుకోకూడదు. తెలుగు, తమిళ ఇండస్ట్రీలకు చెందిన నటీనటుల పేర్లు చెబితే ఇప్పటినుంచే ఊహాగానాలు మొదలవుతాయి. 'దేవర2'లో అతిథి పాత్రలు కూడా ఉంటాయి. అవి సినిమాలో చాలా కీలకమైనవి. అతి త్వరలోనే వాటి వివరాలు ప్రకటిస్తాను అని కొరటాల శివ అన్నారు.'దేవర 2'పై కొరటాల ఎప్పటికప్పుడు అంచనాలు పెంచేస్తున్నారు. మొదటిభాగం కంటే రెండోభాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఇటీవల వెల్లడించారు. పార్ట్ 1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు .ఎన్టీఆర్ కూడా ఈ సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. మొదటి భాగం విజయం సాధించడంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుందన్నారు.

# రొటీన్ కథల నుంచి బయటపడని శ్రీనువైట్ల

విశ్వం మూవీలో కనిపించని కొత్తదనం నటుడు గోపీచంద్.. దర్శకుడు శ్రీను వైట్ల ఇద్దరూ కొన్నాళ్లుగా వరుస పరాజయాలతో సతమతమవుతున్న క్రమంలో... ఇప్పుడీ ఇద్దరూ కలిసి విజయమే లక్ష్యంగా 'విశ్వం'తో విజయదశమి బరిలో నిలిచారు. ఇది వీళ్ల కాంబోలో తొలి సినిమా. ఇప్పటికే దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అసలు కథేంటంటే.. జలాలుద్దీన్ ఖురేషి (జిషు సేన్) కరుడుగట్టిన ఐఎస్ఐ టెర్రరిస్ట్. సంజయ్ శర్మ అనే మారుపేరుతో భారత్‌లో నివసిస్తూ.. విద్యా వ్యవస్థ ముసుగులో విద్యార్థుల్ని తీవ్రవాదులుగా తయారు చేస్తుంటాడు. వాళ్ల సాయంతో పెద్ద ఎత్తున మారణహోమం సృష్టించి భారత్‌ను నాశనం చేయాలని ప్రణాళిక రచిస్తుంటాడు. దీనికోసం కేంద్రమంత్రి సీతారామరాజు (సుమన్) సోదరుడైన బాచిరాజు (సునీల్) సాయం తీసుకుంటాడు. కానీ, తన ఉగ్రచర్యల సంగతి సీతారామరాజుకు తెలియడంతో బాచిరాజుతో కలిసి అతన్ని జలాలుద్దీన్ కిరాతకంగా చంపేస్తాడు. ఈ హత్యను దర్శన అనే ఓ చిన్న పాప చూస్తుంది. దీంతో ఆ పాపను కూడా చంపాలని బాచిరాజుతో చెప్పి ఓ పని మీద కశ్మీర్‌కు వెళ్తాడు జలాలుద్దీన్. అయితే బాచిరాజు ముఠా ఆ పాపను చంపబోగా ఆ చిన్నారి కుటుంబానికి గోపిరెడ్డిగా పరిచయమైన విశ్వం (గోపీచంద్) కాపాడతాడు. శ్రీను వైట్ల చిత్రాల్లో కథలు ఓ థీమ్‌లో సాగుతుంటాయి. దేశానికి కొన్ని విద్రోహ శక్తుల నుంచి ముప్పు ఏర్పడటం.. ఆ కుట్రల్ని భగ్నం చేసేందుకు హీరో తన ఐడింటిటీని దాచి పెట్టి మారుపేరుతో ఓ ఇంటిలో చేరి రహస్యంగా మిషన్‌ను చేపట్టడం.. ఈ క్రమంలో తన తెలివితేటలతో ఆ విద్రోహ శక్తుల్ని తన ట్రాప్‌లో పడేలా చేసి వాళ్ల ఆట కట్టించడం కనిపిస్తుంటుంది. శ్రీను వైట్ల నుంచి వచ్చిన 'దూకుడు', 'బాద్‌షా' చిత్రాలు ఈ కోవకు చెందినవే. ఈ థీమ్ రొటీన్‌గా మారిపోవడంతో శ్రీనుకు వరుస పరాజయాలు ఎదురయ్యాయి.ఈ క్రమంలో గోవా నేపథ్యంలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌తో విరామమిచ్చిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. గోపీచంద్ ఎప్పటిలాగే తనకు అలవాటైన యాక్షన్ పాత్రలో చక్కగా ఒదిగిపోయారు. యాక్షన్, కామెడీ సీక్వెన్స్‌లలో తనదైన శైలిలో చెలరేగిపోయారు. కావ్య థాపర్ తెరపై తన అందచందాల తో గ్లామర్‌గా కనిపించింది. తన పాత్ర నిడివి కూడా ఎక్కువగా ఉంటుంది. డ్యాన్సుల్లో ప్రతిభ చూపే అవకాశం దొరికింది. కాకపోతే నటన పరంగా ప్రతిభ చూపించుకునే ఛాన్స్ దొరకలేదు. ప్రధాన ప్రతినాయకుడిగా జిషు సేన్ గుప్తా అలవాటైన విలనిజంతో ఆకట్టుకున్నాడు. సునీల్‌ను ఒకటి రెండు సీన్స్ మినహా ఆద్యంతం కామెడీ విలన్‌గానే చూపించారు. ఈ కథకు కీలకమైన దర్శన పాత్రను పోషించిన చిన్నారి చక్కటి నటనతో ఆకట్టుకుంది. నరేశ్, ప్రగతి, వెన్నెల కిషోర్, పృథ్వీ, వీటీవీ గణెళిశ్, అజయ్ ఘోష్.. ఇలా బోలెడంత మంది కమెడియన్లు కనిపించారు. వీరిలో ప్రతి ఒక్కరూ వాళ్ల పాత్ర పరిధి మేరకు నవ్వించే ప్రయత్నమే చేశారు. కమర్షియల్ డైరెక్టర్‌గా శ్రీను వైట్ల ప్రతిభకు వంక పెట్టాల్సిన పనిలేదు. కాకపోతే తన రొటీన్ కమర్షియల్ ఫార్మాట్ నుంచి బయట పడటం లేదు. రచయిత గోపీమోహన్ కూడా ఒకే థీమ్‌ను పట్టుకుని బండి నడిపిస్తున్నట్లు అనిపిస్తోంది. కథ.. కథనాల్లో కొత్తదనం చూపించలేకపోతున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం పర్వాలేదనిపిస్తుంది. భీమ్స్ చేసిన 'గుంగురూ గుంగురూ' పాట మాస్ ప్రేక్షకుల్ని అలరిస్తుంది. విజువల్స్ గ్రాండ్‌గా ఉంటాయి. ఇలాంటి రొటీన్ కథను నమ్మి భారీగా ఖర్చు పెట్టిన నిర్మాతల సాహసాన్ని మెచ్చుకోవాలి.




# స్వయంభూ సెట్‌లో.. ఆయుధపూజ





నిఖిల్ కథానాయకుడిగా భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'స్వయంభూ'. ఠాగూర్ మధు సమర్పణలో భువన్, శ్రీకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సోషియో ఫాంటసీ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. భారీ బ్జడెట్‌తో ప్రతిష్ఠాత్మకంగా చిత్రబృందం దీనిని రూపొందిస్తోంది. దేవీ నవరాత్రులను పురస్కరించుకొని తాజాగా ఈ సినిమా సెట్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. సినిమాలో ఉపయోగిస్తోన్న ఆయుధాలన్నింటికీ పూజ చేశారు. దీనికి సంబంధించిన స్పెషల్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. దసరా శుభాకాంక్షలు తెలియజేసింది.

# హీరోయిన్‌తో ప్రేమలో పడ్డ నారా రోహిత్

తొలి సినిమా 'బాణం'తోనే ప్రేక్షకులని ఆకట్టుకున్న హీరో నారా రోహిత్. ప్రతినిధి సినిమాతో ఆడియెన్స్‌కి మంచి కిక్కిచ్చిన రోహిత్.. ఆ మూవీ సీక్వెల్ ప్రతినిధి 2తో మాత్రం నిరాశపరిచాడు. ఇదంతా పక్కన పెడితే ఇండస్ట్రీలోని మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్‌లో రోహిత్ ఒకరు. తాజాగా ఆయన పెళ్ళికి సంబంధించిన అప్డేట్ ఒకటి సందడి చేస్తుంది. అది కూడా ఒక హీరోయిన్‌ని ప్రేమించి పెళ్లిచేసుకోనున్నట్లు సమాచారం. సాక్షాత్ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తమ్ముడి కుమారుడైన రోహిత్ ఇండస్ట్రీలో మంచి సినిమాలతో ఫర్వాలేదనిపిస్తునాడు. భారీ హిట్లు లేకపోయినా డిజాస్టర్ కథలు కూడా తీయకపోవడంతో కెరీర్ సాఫీగానే సాగుతోంది. అయితే వయసు మాత్రం నాలుగు పదులు దాటడంతో పెళ్లి చేసేయాలని నారా ఫ్యామిలీ ఫిక్స్ అయిపోయిందంట. అంతే కాదు త్వరలోనే పెళ్ళికి ముహర్తం కూడా ఫిక్స్ చేశారు. ఈ నెల 13నే ఎంగేజ్మెంట్. ప్రతినిధి 2 సినిమాలో హీరోయిన్‌గా చేసిన 'సిరి' ని రోహిత్ ప్రేమించాడట. ఈ జంట పెళ్లి చేసుకోవడానికి కూడా సిద్దపడటంతో వధువుని ప్రత్యేకంగా వెతికే పని లేకుండా చేశావు అంటూ నారా ఫ్యామిలీ ఖుషి అవుతోంది. ప్రస్తుతం ఈయన ప్రతినిధి 2 సినిమా ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. టీజర్, ట్రైలర్‌లతోనే మంచి హైప్ తెచ్చుకున్న ఈ మూవీ కొన్నాళ్లు చర్చల్లో బాగా నిలిచింది. .

కథ పరంగా ఆ పార్టీని కెలికే ప్రయత్నం అయితే చేయలేదు. కేవలం సీఎం మర్డర్ మిస్టరీ చుట్టూ పొలిటికల్ డ్రామా మాత్రమే చూపించారు.




Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net